
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 03, జనవరి 2024 16 పేజీలు



16వ పేజీలో...

## ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి

-అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలి

-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

# విలాసాలు.. భోగాలతో

## తెలంగాణను వట్టి కుండను చేశారు

- రూ.671లక్షల కోట్ల అప్పును తెలంగాణ నెత్తిన పెట్టారు
- వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీల అమలు
- ప్రజలు ఇబ్బంది పడకూడదనే ప్రజా పాలన
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం రూరల్, జనవరి 02, ప్రభాతవార్త

గత పాలకులు తాము విలాసాలు భోగాలు అనుభవించి తెలంగాణపై రూ.671లక్షల కోట్లు అప్పును రుద్దారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. నిండుకుండలాంటి రాష్ట్రాన్ని వట్టికుండ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పాలేరు నియోజకవర్గంలోని పలు ప్రజా పాలన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. గత పాలకులు అధికారాన్ని అనుభవించడానికే తెలంగాణను వాడుకున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ప్రజానీకాన్ని ఆదుకోవడానికి గాను ప్రజా పాలన కార్యక్రమాన్ని తీసుకొచ్చామని అన్నారు. ప్రజా పాలనలో వచ్చే ప్రతీ దరఖాస్తును కంప్యూటరైజ్ చేస్తామని అన్నారు. వంద రోజుల వ్యవధిలోనే ఆరుగ్యారంటీలను అమలు చేసి తీరుతామని ప్రజలు ఇబ్బంది పడకూడదనే గ్రామాల్లోకి పాలనను తెచ్చామని అన్నారు. కింది స్థాయిలో ఉన్నటువంటి పేదలకు ప్రభుత్వ పథకాలు అందాలన్నదే తమ ప్రభుత్వ తాపత్రయమని అన్నారు.

2 లో..

## మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనుల్లో అవకతవకలపై పొంగులేటి సీరియస్

ప్రజల సొమ్ము ఒక్కరూపాయి కూడా వృథా కానివ్వం

అవతకవలపై విచారణ జరిపిస్తాం

అవినీతి, అక్రమాలపై కలెక్టర్‌కు నేరుగా ఫిర్యాదు చేయవచ్చు

## హరిత బాంధవుడికి.. అందలం

గిరిపుత్రుడికి సింగరేణి ఛైర్మన్ బాధ్యతలు


బలరాం సేవలు సింగరేణికి చాలా అవసరం...

డైరెక్టర్ నుంచి సీఎండీగా ఎదిగిన ప్రకృతి ప్రేమికుడు

పాత సీఎండీ పదవీ కాలం పూర్తి... కొత్త సీఎండీగా బలరాం నియామకం

సింగరేణి నూతన సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన బలరాం

2 లో..



కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:

కష్టం... అన్న పదం ఆయనకు ఎంతో ఇష్టం... ఎందుకంటే ఎన్నో సమస్యాత్మకమైన కష్టాలను ఎదుర్కొంటూ అనుకున్న గమ్యాన్ని అధిగమించినందుకు... చేరువయ్యే గమ్యాలు ఒక స్వప్నంలా ఉన్నా... వాటి తాలూకు నిర్ణయాలు ఆయన మనసు అంచున ఎంతో దృఢ సేంకల్పంతో ఉన్నాయి... బరువైన బాధలు మోసినవాడే విలువైన సేవలు అందివ్వగలడు అనే నానుడికి అతనొక ప్రత్యామ్నాయంగా ఉన్నారు... విద్యనభ్యసించే దశలో పేదరికం, పరిసరాలు, కుటుంబ నేపద్యాలు, మూడుముళ్ల బంధాలు, ఆర్థిక ఇబ్బందులు ఇవేమీ అడ్డంకులు కావని మనం నమ్మిన సిద్దాంతమే అత్యున్నతమైన స్థాయికి చేరుస్తుందని నమ్మిన నిరాడంబరుడు... ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు ఈయన జీవితం ఒక స్ఫూర్తి దాయకం... చాలా మంది అధికారులకు తాను అవలంభిస్తున్న వ్యవహారశైలి ఒక ప్రేరణ... గిరిజన ముద్దుబిడ్డగా... అడవితతల్లి ఒడిలో



## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

-ఆరేళ్ళ చిన్నారి మృతి

-మరో మహిళకు గాయాలు

-గ్రామస్తుల ఆందోళన

-కుటుంబ సభ్యులకు నచ్చజెప్పిన పోలీసులు

2వ పేజీలో...

## ఆయిల్‌ఫెడ్ ఎండిని బదిలీ చేయాలి

కొత్త ఫ్యాక్టరీ టెండర్లపై విచారణ జరపాలి

తత్తిమా కార్పొరేషన్లదీ ఇదే వరస

ఐఎఎస్‌ల తోనే ఎండి పోస్టులు భర్తీ చేయాలి

ముఖ్యమంత్రికి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఫిర్యాదు



2వ పేజీలో...

# ఆయిల్‌ఫెడ్ ఎండిని బదిలీ చేయాలి

**కొత్త ఫ్యాక్టరీ టెండర్లపై విచారణ జరపాలి**

**తత్తిమా కార్పొరేషన్లదీ ఇదే వరస**

**ఐఏఎస్‌ల తోనే ఎండి పోస్టులు భర్తీ చేయాలి**

**ముఖ్యమంత్రికి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఫిర్యాదు**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

గతంలో ఐఎఎస్‌ల అజమాయిషీలో రూ.1000 కోట్లకు పైగా లాభాలతో విలసిల్లిన టిఎస్ ఆయిల్‌ఫెడ్.,ప్రస్తుత ఎండి పాలనలో భ్రష్టుపట్టిందని తెలంగాణా పబ్లిక్ సెక్టార్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేసింది. అధ్యక్షులు బాసాబత్తిని.రాజేశం, ప్రధాన కార్యదర్శి దొంత.ఆనందంల నాయకత్వంలో ఈమేరకు మంగళవారం నాడు మెయిల్ పెట్టి, దాని ప్రతిని ప్రభాతవార్తకు అందించడమే కాకుండా అనేక విషయాలను వివరించారు. ప్రధాన అంశాలేమంటే జిఓఆర్‌టి నెంబర్ :478/తేది: 01.03.2021 ప్రకారం నాటి ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ ప్రస్తుత ఎండిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని, నిజానికి ఆసమయంలో ఎండిగా పనిచేస్తున్న నిర్మల ఆధ్వర్యంలో ఫెడరేషన్ ప్రగతి పధంలో సాగుతున్నా.,కొందరికి కొన్నింట్లో అడ్డుగా ఉన్నారనే దుగ్ధతో ఈ ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారన్నారు. పైగా ఆ జిఓలో ఎన్నాళ్ళు ఈ పోస్టులో ఉంటారో వివరించకుండా విచిత్రంగా ప్రవర్తించారని అన్నారు.



కమీషనర్‌అండ్‌రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ శాఖలో అడిషినల్ కమీషనర్‌గా పనిచేస్తున్న అధికారికి ఆయిల్‌ఫెడ్ ఎండి హోదాజీవితకాలమా అనే అనుమానం కలుగుతున్నదన్నారు. సీడ్‌లింగ్స్ కొనుగోళ్ళు, నర్సరీ నిర్వహణలు, కొత్త పామాయిల్ ఫ్యాక్టరీ టెండర్లవ్యవహారంలోనూ సమాఖ్య ఏవిధంగా అభాసుపాలవుతున్నదో కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తల క్లిప్పింగ్‌లను కూడా ఈ ఫిర్యాదుతో జత చేస్తున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు వివరించారు. ఈ ఎండి చర్యల కారణంగా సగటు పామాయిల్ రైతు ప్రయోజనాలతో పాటు సమాఖ్య ప్రతిష్ఠకూడా దిగజారుతున్నదన్నారు. దీనిపై విచారణకు ఆదేశిస్తే అనేక వ్యవహారాలను తాము ఆధారాలుగా అందిస్తామన్నారు. ఇదే విధంగా తెలంగాణా స్టేట్ టూరిజం డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ కూడా ఇలానే దిగజారిపోయిందని, ఎండి చర్యల కారణంగా పరిస్థితి ఏవిధంగా మారిందో.,ఫైళ్ళు తగలబడటమేమిటో ? దానివెనకాతల ఎవరున్నారో ? జ్యుడిషియల్ ఎంక్వయిరీకి ఆదేశించాలని అన్నివైపులనుంచీ డిమాండ్లు వస్తున్నాయని ఫిర్యాదులో ఉదహరించారు. తెలంగాణా స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ లిమిడెట్ (టిఎస్ఎంఎస్ఐడిసి) కూడా అవినీతి ఆరోపణలతో నాశనమయిందని, ఈ ఎండి గత ఐదేళ్ళకు పైగా ఒకే కార్పొరేషన్‌లో బదిలీ లేకుండా ఏకఛత్రాధిపత్యంగా పెత్తనం చెలాయిస్తున్నారని, ఇది నిబంధనలకు విరుద్ధమని అందులో చెప్పారు. ఈయన కోటానుకోట్ల విలువైన మందులు, ఇతర సామాగ్రిని అక్రమంగా కొనుగోలు చేయగా, ఇందులో పూర్వపు డిఓహెచ్ పాత్రకూడా ఉన్నదన్నారు. ఈ ఎండినే కాకుండా ఆయిల్‌ఫెడ్, టూరిజం కార్పొరేషన్ల మేనేజింగ్ డైరెక్టర్లను తక్షణం బదిలీ చేసి, ఆ విభాగాల్లోని అక్రమాలపై న్యాయ విచారణ జరపాలని ఈ ఫిర్యాదులో డిమాండ్ చేశారు. నాన్‌ఐఎఎస్‌ల కారణంగానే ఇలాంటి అనర్థాలు వచ్చి పడుతున్నాయని, కార్పొరేషన్లన్నింటికీ ఐఎఎస్‌లనే నియమించాలని వారు ముఖ్యమంత్రికి సవినయంగా విజ్ఞప్తి చేశారు. లోగడ కాంగ్రెస్ ప్రభుత్వం 95 పబ్లిక్ సెక్టార్లను గుర్తించగా, వాటన్నింటికీ ఐఎస్‌లే నాయకత్వం వహించారని, బిఆర్ఎస్ వచ్చాక రాజకీయజోక్యం మితిమీరి వాళ్ళకి నచ్చిన ఎండిలకు విచ్చలవిడిగా పగ్గాలు ఇచ్చేయడం మూలంగా, కార్పొరేషన్లకు వీళ్ళంతా తెల్ల ఏనుగుల్లా తయారయ్యారని ఆరోపించారు. తామంతా 40ఏళ్ళకుపైగా పలు కార్పొరేషన్లలో సేవలందించామని, కానీ పెన్షన్ సదుపాయానికి నోచుకోలేదని, అందువల్ల తమ కుటుంబాలు ఆర్థికంగా అవస్థలు పడుతున్నాయని కూడా వివరించారు. గత పాలకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని, మీరైనా మామీద దయుంచి పెన్షన్‌తోపాటు, మెడికల్ ఇన్స్యూరెన్స్ సదుపాయం సమకూరేలా చూడాలని, సర్వీస్‌లో ఉన్నప్పుడు మాత్రం ఇది అందుబాటులో ఉన్నదని, తిరుగులేని విజయాన్ని సాధించి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన మీరు ఈ విషయాలపై పెద్దమనసు చేసుకుని పరిశీలించి వాస్తవాల ఆధారంగా విచారణ జరిపించాలంటూ వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## హరిత బాంధవుడికి "అందలం..."

ఎదిగిన ఒక నిగర్విగా, ప్రకృతి సోయగాల పరిమళాలు ఆస్వాదించిన హరిత బాంధవుడిగా, అనునిత్యం కార్మికుల శ్రేయస్సు కోసం ఆరాటపడే ఒక శ్రామికుడిగా తాను అవలంభిస్తున్న ధోరణి ఎంతో మందికి ఆదర్శనీయమనే చెప్పాలి... దేశపు ఆర్థిక రాజధాని... అతిపెద్ద వాణిజ్య కేంద్ర మైన ముంబాయిలో పన్నులు ఎగ్గొడుతూ తిరిగే అతి పెద్ద సంస్థల యజమానులను సుపరిచితం ఎన్.బలరాం ఐఆర్ఎస్ పనితనం అంటే ఏం టో... వాళ్లకి ఎప్పటికీ అందు బాటులో ఉండే సిం గరేణి కార్మికులకు తెలుసు డైరెక్టర్ (పా) పల కరింపు ఏంటో... కార్మిక సంఘ నాయ కులను అడగవచ్చు సంస్థలో ఆ అధికారి చేసిన సంస్క రణలు ఎన్నో... కోవిడ్ లాంటి మహమ్మారి సమ యంలో సింగరేణిలో ఆక్సిజన్ ప్లాంట్ స్థాపితం ఆయన చొరవతోనే జరిగింది. విభిన్న శైలి, వ్యూహాత్మకమైన పనులు, పెను సవాళ్లకు వెనుతిరగని నైజం ఆయనది... తన పట్టుదలే తనను ఇంత గొప్ప స్థానంలో నిలబెట్టింది.... సింగరేణి సంస్థలో డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన అనతి కాలంలోనే సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేట్టారు...

**– ఆయన జీవితం అందరికీ ఆదర్శం...**

1980 జూలై 29న సాధారణ రైతు కూలీ కుటుంబంలో మొదటి సంతానంగా జన్మించిన ఎన్.బలరాం చిన్న నాటి నుంచే ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ విద్యాభ్యాసాన్ని సాగించారు. వ్యవసాయ కూలీ పనులు, సుతారి పనులు, గ్యాస్ బండలను కొన్ని అంతస్తుల వరకు చేరనచడం, అన్నం వండే క్రమంలో గంజిని వడబోస్తూ చేతులు కాల్చుకోవడం , ఒక ఆటో డ్రైవర్‌గా, ట్యాక్సీ డ్రైవర్‌గా, గురువులు గర్వంగా చెప్పకునే ఓ గొప్ప విద్యార్థిగా, తల్లిదండ్రులు మెచ్చిన కొడుగ్గా తన బాల్యం, యవ్వనం కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూ... ఓ గెజిటెడ్ ఆఫీసర్ కావాలన్న ధ్యేయంతో ముందుకు సాగిన అతని విద్యాభ్యాసం... ఇండియన్ రెవెన్యూ సర్వీస్ సాధించే వరకు విశ్రమించలేదు... కార్పోరేట్ విద్యను అభ్యసిస్తూ కావాల్సిన వసతులన్నీ అందుబాటులో ఉంటూ సాగిన ప్రయాణం కాదతనిది... ప్రభుత్వ పాఠశాలక పదుల కిలోమీటర్ల నడుచుకుంటూ వెళ్లడం, ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలలో తప్పిపోయి వివాహ బంధం ఏర్పడినా దూర విద్యను అభ్యసిసూనత కుటుంబ భారాన్ని మోస్తూ అప్పటికే ఏర్పడిన ముగ్గురు పిల్లల సంతానంతో సాగించిన అతి క్లిష్టమైన జీవితం అతనిది... ఎన్నో చేదు అనుభవాల చరిత్రలో ఏనాడూ చలించక... మిక్కిలి ధైర్యంతో మిన్నంటిన మధ్యంతర బంధాన్ని, పరిహాసమాడే పేదరికాన్ని ప్రోత్సాహకం అందివ్వని పరిసర సమాజాన్ని నిర్ణయాత్మకమైన నేర్పుతో గెలిచి ఎంతో మందికి ఆదర్శ దార్శనీకుడిగా నిలిచిన ప్రయాణం ఆయనది...

**– డైరెక్టర్ నుంచి సీఎండీగా ఎదిగిన ప్రకృతి ప్రేమికుడు**

2010లో సివిల్ సర్వీసెస్ ఉత్తీర్ణత అయినప్పటి నుంచి విశ్వసనీయతపు విలువలతో కూడిన సేవలు అందిస్తూ తోటి అధికారులకు ఆదర్శప్రాయులుగా నిలుస్తున్నారు. ముంబైలో అసిస్టెంట్ కమీషనర్‌గా నిర్ణయాత్మకమైన ఆలోచనలతో బడా సంస్థల నుంచి పన్నులు రాబట్టి అందరి మన్ననలు పొందారు. 2019 సంవత్సరంలో సింగరేణి సంస్థలో ఫైనాన్స్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన ఈ ఆరేళ్లలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు చేశారు. కోవిడ్ సమయంలో సంస్థలో ఆక్సీజన్ ప్లాంట్ నెలకొల్పడం, డైరెక్టర్ (పా) గా కార్మికులకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండటం, ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందేందుకు కావాల్సిన పరికరాలు , సిబ్బందిని సమయానుగుణంగా ఏర్పాటు చేయడం, ముఖ్యంగా ఫైనాన్స్ విభాగంలో గడిచిన మూడేళ్లలో కాగ్ (కంప్ట్రోలర్ అండ్‌ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా) నుంచి నిల్ కామెంట్, కొత్త ప్రాజెక్టుల కోసం సంస్థ బ్యాంకు నుంచి తీసుకునే రుణాలు అతి తక్కువ శాతం వడ్డీ రేటుతో పొందడం, సింగరేణీయులకు రూ. 50 లక్షల వరకు ఉచిత బీమా అందివ్వడం, వేతన ఒప్పంద లెక్కలు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించడం లాంటివి చేస్తూ తన వృత్తిని అమితంగా ప్రేమిస్తూ సింగరేణిలో ఎంతో మంది అధికారులకు ఆదర్శప్రాయునిగా నిలిచారు. సింగరేణి సంస్థకు ఆయన చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం ఆయనకు డైరెక్టర్ నుంచి ఏకంగా సీఎండీ స్థాయిలో కూర్చోబెట్టింది. ఆయన లాంటి డైనమిక్ అధికారి సేవలు మరింత కావాలని, సింగరేణి మనుగడకు ఇలాంటి అధికారులే ముఖ్యమని భావించి సీఎండీగా బాధ్యతలు అప్పగించింది...

**– అధికారులు, కార్మిక నాయకుల హర్షం**

సింగరేణి నూతన సీఎండగా బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్ (పా) బలరాం నియామకం పట్ల బీఎంఎస్ నేత మాధవ్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. గిరిజన ముద్దుబిడ్డ అయిన ఐఆర్ఎస్ బలరాం నాయక్‌కు అత్యున్నత స్థానం కల్పించడం పట్ల ఆయన తన ఆనందాన్ని వెలిబుచ్చారు. అదే విధంగా సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు నూతన సీఎండీగా బలరాం బాధ్యతలు చేపట్టడం పట్ల తమ హర్సం వ్యక్తం చేశారు.

**– సీఎంను కలిసిన నూతన సీఎండీ**

సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సీఎండీ బలరాం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్చాన్ని అందిం చారు. తనకు ఇంత గొప్ప అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని, సంస్థను అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్తానని సీఎండీ చెప్పారు.



## విలాసాలు భోగాలతో

(మొదటి పేజీ తరువాయి..)

**మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనుల్లో అవకతవకలపై మంత్రి పొంగులేటి సీరియస్**



మండల పరిధిలో గల మద్దులపల్లిలో నిర్మాణం జరుగుతున్న మోడల్ మార్కెట్ పనులను రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. మార్కెట్ నిర్మాణ పనులపై మంత్రి అధికారులపై సీరియస్ అయ్యారు. పనుల్లో నాణ్యతా లోపంగా జరిగితే ఉపేక్షించేది లేదన్నారు. ప్రజల సొమ్మును ఒక్క రూపాయి కూడా వృథా కానివ్వబోమన్నారు. మార్కెట్‌లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపిస్తామన్నారు. అవినీతి, అక్రమాలపై కలెక్టర్‌కు నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఎత్తుగా ఉన్న గుట్టలను, మట్టి తవ్వి సొమ్ము చేసుకున్నారని ఇక్కడ ప్రజలు చెబుతున్నారన్నారు. మళ్లీ ఫిల్లింగ్ చేసేందుకు గ్రావెల్‌ను ఎందుకు తోలుతున్నారన్నారు. మార్కెట్‌లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి అవినీతి జరిగిందని తేలితే ఎంతటి వారైనా వదిలి పెట్టేది లేదన్నారు. మార్కెట్ పరిసర ప్రాంతాల్లో రైతుల భూములు సర్వే చేసి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు.

ఖమ్మం నగరంలో ఇటీవల ఓ కార్పొరేటర్ అడ్డగోలు వ్యవహారం చేశారని, 59 జిఓ కింద అక్రమంగా 429 గజాలు రెగ్యులైజ్ చేసుకున్న సంగతి మీడియా ద్వారా బయటికి వచ్చిందని, ప్రభుత్వం ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుందన్నారు. అనంతరం నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను, జెఎన్‌టియు కళాశాల ప్రాతిపాదిత స్థలాన్ని మంత్రి పొంగులేటి పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వి.పి.గౌతమ్, మద్దులపల్లి సర్పంచ్ కర్లపూడి సుభద్ర, మార్కెటింగ్ శాఖ ఇఇ లక్ష్మణ్ గౌడ్, డిఇ కరుణాకర్ రెడ్డి, సెక్రటరీ అంజనేయులు, కాంగ్రెస్ నాయకులు కల్లెం వెంకటరెడ్డి, బండి జగదీష్, మద్ది మల్లారెడ్డి, బైరు హరినాధ్ బాబు, గుమ్మడి సుబ్బారావు, నల్లపునేని అప్పారావు, తమ్మినేని నవీన్, ఏటుకూరి సుధాకర్, సిపిఐ నాయకులు దండి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో ఎదురుకాల్పులు

**చర్ల, ప్రభాతవార్త :**

ఛత్తీస్‌ఘడ్‌లోని గంగులూరు పోలీసు స్టేషన్ పరిధిలోని ముంతవండిలో పోలీసులకు నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో ఆరు నెలల బాలిక మృతిచెందింది. బాలిక తల్లితో పాటు ఇద్దరు డీఆర్‌జీ సైనికులు బుల్లెట్ గాయాలయ్యాయి. దీంతో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఎన్‌కౌంటర్‌లో పలువురు నక్సల్స్ గాయపడ్డారని పోలీసులు తెలిపారు. సోమవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో గంగులూరు పోలీసు స్టేషన్ పరిధిలోని ముంతవంటి గ్రామ అడవుల్లో పోలీసులకు నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఇద్దరు డీఆర్‌జీ జవాన్లకు గాయాలయ్యాయి. మరో పోలీసులపై కాల్పులు జరుపుతూ గ్రామంలోకి చొచ్చుకువచ్చారు. ఈ క్రమంలో మావోలపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో గ్రామానికి చెందిన ఆరు నెలల చిన్నారికి బుల్లెట్ తగిలి చనిపోయింది. అదే సమయంలో బాలిక తల్లి చేతికి బుల్లెట్ గాయమైంది. కాల్పులు జరుపుతూ అడవిలోకి పారిపోయారు. కాల్పుల అనంతరం గాయపడ్డ వారిని హుటాహుటిన వైద్యశాలకు తరలించారు పోలీసు ఉన్నతాధికారులు. ఈ ఎన్‌కౌంటర్‌లో బైరంగడ్ ఏరియా కమిటీ కార్యదర్శి చంద్రన్నతో పాటు పలువురు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ఘటన తరువాత డీఆర్‌జీ, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది గాలింపులు చేపట్టారు.

# అర్హులైన వారందరికి ఆరు గ్యారంటీల పథకాలు

**పేదరికం లేకుండా చేయడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం: ఎమ్మెల్యే కనకయ్య**

*కామేపల్లి, జనవరి 2 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం సాతానిగూడెం, ముచ్చర్ల, ఊట్కూరు, తాళ్లగూడెం గ్రామాలలో మంగళవారం జరిగిన ప్రజా పాలన గ్రామ సభలలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి ప్రజలను ఎక్కువ సేపు నిరీక్షించకుండా, అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులను అధికారులే స్వయంగా పూర్తి చేయాలని, వెంటనే వారికి రశీదు ఇవ్వాలని సూచించారు. అనంతరం కోరం కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు అధికారం చేపట్టిన కేవలం నెల రోజులలోపే దరఖాస్తుల ప్రక్రియ చేపట్టిందని, దరఖాస్తులు పరిశీలించిన తర్వాత పథకాల అమలు జరుగుతుందని, ఈ నెల



6వ, తేదీన కాకుండా మిగతా రోజులలో కూడా దరఖాస్తులను తీసుకునే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పేదరికం అనేది లేకుండా చేయడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమని పేర్కొన్నారు. దొరల తెలంగాణ కాదని, ప్రజల తెలంగాణ అని, సామాజిక తెలంగాణ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఇచ్చిందని, ప్రజలందరి కోరిక మేరకు మేనిఫెస్టోలో 6గ్యారంటీల పథకాలను ప్రకటించిందని, ప్రతి ఒక్కరికి పథకాలు అమలు అయ్యేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని



తెలిపారు. ఈ గ్రామ సభలలో ఎంపీడీవో కుదుముల విజయభాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ చల్లూరి సుధాకర్, మండల స్పెషల్ ఆఫీసర్ జి.రవికుమార్, టీడీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఏవో బి.తారాదేవి, సర్పంచ్‌లు బి.నాగమణి, జె.ఊసీ, కొడెం సులోచన, లకావత్ సునీత, ఎంపీటీసీలు ఏపూరి హేమమాలిని, నల్లమోతు లక్ష్మయ్య, ఉపసర్పంచ్ ఏపూరి లతాదేవి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు వి.లలితమ్మ, బి.వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఘన సన్మానం

**అభినందన సభలో ఎమ్మెల్యే కోరం, గోపాల్‌రెడ్డి, పువ్వాల**

*కామేపల్లి, జనవరి 2 (ప్రభాతవార్త):*



కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను మంగళవారం ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని ముచ్చర్ల వెంకటలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అభినందన సభలో ప్రతిష్టాత్మకంగా జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గంలో భారీ మెజార్టీతో విజయం సాధించిన ఎమ్మెల్యే కనకయ్యను ఘనంగా భారీ పూలదండలతో, శాలువా కప్పి సన్మానించారు. మండల పరిధిలోని పార్టీ



నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువజనులు వందలాదిగా తరలివచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ డీవీ, మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్, షేక్ ఫత్తే మహమ్మద్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు ఎమ్మెల్యేను సన్మానించి మండల సమగ్ర అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు తోడ్పడాలని కోరారు. ప్రధానంగా 6గ్యారంటీల అమలులో కూడా తగిన ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీకి కామేపల్లి మండలం కంచుకోట అనే చరిత్రను ఎన్నటికీ చెరగనివ్వమన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తగిన ప్రాధాన్యతను, విలువను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికల అనంతరం పార్టీలో చేరికలను ఎంత మాత్రం ప్రోత్సహించడం లేదని తెలిపారు. మండల పార్టీ అభీష్టం మేరకే ఈ విషయంలో ముందుకు సాగటం జరుగుతుందన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి గోపాల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల మాట్లాడుతూ.... రాబోయే ఎన్నికలలో పార్టీ గెలుపు కొరకు పార్టీ శ్రేణులు ఇప్పటి నుండే సైనికుల్లా కృషి చేయాలని కోరారు. ప్రజలతో పాటు పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. 6గ్యారంటీలు అమలుకు, అర్హులైన వారికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రభుత్వ పరంగా అందించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. పండుగ వాతావరణంలో కోలాహలంగా నిర్వహించిన ఈ అభినందన సభలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవేంద్ర రామకృష్ణ, ఎంపీటీసీలు ఏపూరి హేమమాలిని, సునీత, సర్పంచులు కొడెం సులోచన, లకావత్ సునీత, మాలోత్ రామచందర్, టీడీపీ రాష్ట్ర నాయకులు తోటకూరి శివయ్య, మండల నాయకులు అజ్మీరా హరినాయక్, కిలారు కృష్ణయ్య, సీపీఐ నేతలు ఏపూరి బ్రహ్మం,



పుచ్చకాయల వెంకటేశ్వర్లు, ఏపూరి లతాదేవి, వైఎస్‌ఆర్‌టీపి మండల అధ్యక్షులు రెడబోతు సత్తిరెడ్డి, మాజీ ఎంపీటీసీ జర్పుల లక్ష్మణ్‌నాయక్, మాలోతు సరిరాంనాయక్, మద్దినేని రమేష్‌బాబు, రాయల లక్ష్మయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాయబారపు కవిరాజు, యువజన నాయకులు నల్లమోతు వెంకటనర్సయ్య, మాలోత్ బావుసింగ్, భూక్యా శ్రీరాములు, ఆలోత్ శివ, మోహన్, దొడ్డ వేణు, బానోత్ నర్సింహనాయక్, మేకపోతుల మహేష్, మేకల మల్లికార్జునరావు తదితరులు పాల్గొని ఎమ్మెల్యే కనకయ్యను, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డిని సన్మానించారు.

## కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

*కురవి, జనవరి2, (ప్రభాతవార్త)*

రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం నాల్గొవ రోజు విజయవంతంగా కొనసాగుతుంది. ఇందులో భాగంగా మంగళవారం కురవి మండలకేంద్రంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఈ నెల 6వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. అభయహస్తం దరఖాస్తులో ఎలాంటి తప్పిదాలు చేయరాదని సూచించారు. మధ్య దళారుల ద్వారా జిరాక్స్ దరఖాస్తులను తీసుకోవద్దని ప్రభుత్వం అందిస్తున్న దరఖాస్తులను తీసుకోవాలని కోరారు.

# నేరాలు-దారుణాలు

## విలేకరిపై పరువు నష్టం కేసు కొట్టివేత....

*కారేపల్లి,జనవరి 2, (ప్రభాతవార్త :*

పత్రికలో రాసిన వార్తపై కారేపల్లికి చెందిన ఒ పత్రిక విలేకరి భీమవరపు శ్రీనివాసరావుపై వేసిన పరువునష్టం కేసును కొట్టివేస్తూ ఖమ్మం 3వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వినుకొండ మాధవి మంగళవారం తీర్పు చెప్పారు. జర్నలిస్ట్ తరుపు కేసును వాదించిన సీనియర్ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కొత్త కమలాపురం గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల విచారణకు సంబంధించి 2010లో దినపత్రికలో కథనం ప్రచురితమైంది. ఈ కథనంపై కమలాపురం గ్రామానికి చెందిన గ్రామ సమాఖ్య నిర్వాహకురాలు కోర్టులో ప్రైవేట్ కంప్లైట్ ద్వారా కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో పరువునష్టం కేసు నమోదు చేయించారు. ఈ కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి సరైన ఆధారాలు లేనందున కేసు కొట్టివేస్తున్నట్లు తీర్పు వెలువరించారు. సీనియర్ జర్నలిస్ట్ భీమవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ... పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే వారికి ఈ తీర్పు చెంపపెట్టు లాంటిది. ఉద్దేశ్యపూర్వకంగా విలేకరులను ఇబ్బంది పెట్టే వారిని పట్టించుకోకుండా నిజాయితీగా, నిబంధద్ధతతో పనిచేసే జర్నలిస్టులకు వృత్తి పట్ల మనోధైర్యాన్ని నింపేందుకు ఈ తీర్పు ఎంతగానో దోహదపడి ధర్మం ఎప్పటికీ విజయం సాధిస్తుందనే నమ్మకం కలుగుతోంది.

## కత్తుల దాడిలో గాయాలైన రాజు మృతి

*కారేపల్లి,జనవరి 2, (ప్రభాతవార్త :*



కత్తులతో దాడి చేయగా తీవ్రంగా గాయపడ్డ రాజు మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... కారేపల్లి మండలం రంగారాళ్ళబోడులో రంగురాళ్లబోడుకు చెందిన బానోత్ రాజు, గుగులోత్ బాలాజీలకు 2నెలల క్రితం గ్రామంలో జరిగిన వ్యక్తి దశదిన కర్మల సందర్భంగా గొడవ జరిగింది. ఇరువురి ఇండ్లు పక్కపక్కనే ఉండటంతో అప్పటి నుండి వీరి మధ్య తగాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి మద్యం సేవించిన వీరు ఒకరిపై ఒకరు గొడవపడ్డారు. ఈ క్రమంలో గుగులోత్ బాలాజీ కత్తిని తీసుకొచ్చి బానోత్ రాజుపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో రాజు కడుపులో కత్తి దిగి రక్తస్రావం కావటంతో పాటు కడుపులో పేగులు బయటకు వచ్చాయి. గ్రామస్తులు రాజును ఇల్లందు ఆస్పత్రికి తరలించి, అటునుండి ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. వైద్య చికిత్స చేస్తున్న క్రమంలో రాజు మృతి చెందినట్లు కారేపల్లి ఎస్ఐ పి రామారావు తెలిపారు. దీనికి సంబంధించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*తల్లాడ, జనవరి 2, (ప్రభాతవార్త*

మండల పరిధిలోని పినపాక ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా మండల పరిధిలోని రెడ్డిగూడెం, మంగాపురం, గొల్లగూడెం, అంబేద్కర్ నగర్ తదితర గ్రామాలలో బుధవారం ఉదయం గం. 8.00ల నుండి మధ్యాహ్నం గం. 2.00 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తల్లాడ విద్యుత్ ఎఈఈ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా పొదెం పుట్టిన రోజు వేడుకలు

*పినపాక, జనవరి 02, (ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు పొదెం వీరయ్య పుట్టిన రోజు వేడుకలను మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షులు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులతో కలిసి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. పొదెం వీరయ్య కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.బషీరుద్దీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడుముల రవీందర్ రెడ్డి, వారా శంకర్, యాలం బుచ్చిబాబు, కొండేరు సంపత్, కొండేరు పుల్లయ్య, వీర ముష్టి నర్సింహారావు, గంగిరెడ్డి సంజీవరెడ్డి, వెన్నెల ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొదెం వీరయ్య జన్మదిన వేడుకలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::




మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, ఏఐసీసీ సభ్యుడు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొదెం వీరయ్య జన్మదిన వేడుకలను బీ.బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి వీరయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బర్ల నాగమణి మాట్లాడుతూ .. నిస్వార్ధపరుడు పార్టీకి విధేయుడు అని, కష్టకాలంలో కూడా పార్టీని కాపాడుకుంటూ వచ్చి భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి ముఖ్య పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షుడు భూక్య సుగుణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ దివ్య, టౌన్ అధ్యక్షుడు మంద నాగరాజు, లక్ష్మణ్, కువ్వరపు వెంకటేష్, బర్ల సాయి, మహబూబ్, రామచంద్రయ్య, గిరిజ, లక్ష్మీ, రాధా, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## పొదెం వీరయ్య పుట్టిన రోజు సందర్భంగా రొట్టెలు, పండ్లు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం మాజీ శాసనసభ్యుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య జన్మదిన వేడుకలను మంగళవారం దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మినగరంలోని పార్టీ కార్యాలయం వద్ద టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్ కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. అనంతరం దుమ్ముగూడెం పీహెచ్‌సీలో రోగులకు పాలు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బైరెడ్డి సీతారామారావు, శిరపు అప్పలరెడ్డి, పిలకా వెంకటరమణారెడ్డి, దర్శి సాంబశివరావు, అన్నె నారాయణమూర్తి, జిలకర వెంకటేశ్వర్లు, రాజారెడ్డి, తెల్లం హరికృష్ణ, కనుబుద్ధి దేవా, లంక శివ, డింగి సందీప్‌రెడ్డి, సొడి చంటి, వర్సా చిన్నరావు, లంకా రాంప్రసాద్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే వెంకట్రావు చొరవతో ప్రగళ్ళపల్లి లిఫ్ట్ పునఃనిర్మించాలి

**-ఏజెన్సీ భూములు సస్యశ్యామలం అయ్యేలా భద్రాచలం ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని గోదావరి నదిపై ఉన్న ప్రగళ్ళపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ అభివృద్ధి చేసి ఏజెన్సీలో ఉన్న ఆదివాసీ గ్రామాలకు సాగునీరు అందేలా స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు చొరవ తీసుకుని ఆదివాసీల అభివృద్ధికి కృషి చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తెల్లం నర్సింహారావు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని మారేడుబాక



గ్రామంలో కే.రాము అధ్యక్షతన ఆ సంఘ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా తెల్లం నర్సింహారావు మాట్లాడుతూ .. భద్రాచలం నియోజకవర్గానికి విద్యావంతుడైన నాయకుడు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడని, భద్రాచలం డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తాడని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దుమ్ముగూడెం మండలంలోని ప్రగళ్ళపల్లి లిఫ్ట్ ఇరిగేషన్‌ను పునఃరుద్ధరిస్తే మండల పరిధిలోని బట్టిగూడెం, దబ్బనూతుల, కొత్తూరు, కమలాపురం, ఆర్లగూడెం, ఎర్రబోరు, అడవి రామారం, లచ్చిగూడెం, మారాయిగూడెం, బీమవరం, కోయనర్సాపురం, రామచంద్రునిపేట, చెరుపల్లి, కొత్తపల్లి తదితర గ్రామాలకు సాగునీరు అందుతుందని, ఎన్నో ఏండ్లుగా ఆదివాసీలు ఎదురుచూస్తున్న ఈ పథకాన్ని నిర్మించేలా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రేసు ఆదినారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## పొదెం వీరయ్య పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం

భద్రాచలం అర్బన్ ప్రభాతవార్త :



టీపీసీసీ ఉపాధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య జన్మదినం భద్రాచలం పట్టణం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు జరిగాయి. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్ ఆధ్వర్యంలో స్థానిక సరోజిని వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. ప్రజా సమస్యలను తీర్చడానికి నిరంతరం పరితపించే వ్యక్తి వీరయ్య అని, 35 ఏళ్ళ రాజకీయ జీవితంలో ఎంతోమందికి సహాయకుడిగా, తన రాజకీయ జీవితం భవిష్యత్ తరాల వారికి దిక్సూచిగా ఉండేలా నడుచుకునే వ్యక్తి వీరయ్య అని, నిజాయతీకి నిలువుటద్దం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డిపట్ల సత్యలింగం, రౌతు నరసింహారావు, ఎన్‌ఎస్‌యూఐ నియోజకవర్గం అధ్యక్షుడు సరెళ్ళ వెంకటేష్, ఆర్కే షాపింగ్‌మాల్ అధినేత దొడ్డిపట్ల కోటేష్, లక్ష్మిప్రసన్న రెసిడెన్సి అధినేత ధనకొండ ప్రసన్నకుమార్, రాగం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

**-యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో**

యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా పొదెం వీరయ్య జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీష్‌కాలనీలోని కారుణ్య అనాధ పిల్లల ఆశ్రమంలో కేక్ కట్ చేసి పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కోల్లపూడి, అమృతవరుణ్, వాసిరెడ్డి సాంబశివరావు, ప్రదీప్, శ్రీను, శ్రీనివాస్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ము గూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యా లమ్మ అమ్మవారిని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వెంకట్రావును సాదరంగా ఆహ్వానించి గుడిలోకి తోడొక్కని వెళ్ళారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులతో మాట్లాడి దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, లంకా శివకుమార్, కెల్లా శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల్లో 2021 ధరఖాస్తులు స్వీకరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల ంలోని మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభల్లో లబ్ధిదారుల నుండి 2021 ధరఖాస్తులను అధికారులు స్వీకరించారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని గౌరవరం, దుమ్ముగూడెం, కోయనర్సాపురం, నారాయణ రావుపేట, పెద్దనల్లబెల్లి, ప్రగళ్ళపల్లి గ్రామపంచాయతీలో నాలుగవ రోజు గ్రామసభలు నిర్వహించారు. దుమ్ముగూడెం మండలంలో ఆరు గ్రూప్ టీం లీడర్లుగా బాధ్యతలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ చంద్రశేఖర్‌రావు, ఎంపీడీవో జీ.ముత్యాలరావు, ఏ.వో నవీన్‌కుమార్, ఎంఈవో సున్నం సమ్మయ్య, ఏఈలు రాంబాబు, రాజు సుహాస్, తదితరులు పాల్గొన్నారు.

**-నారాయణరావుపేటలో 417 ధరఖాస్తులు స్వీకరణ**

దుమ్ముగూడెం మండలంలోని ప్రజా పాలన గ్రామసభల్లో నాలుగవ రోజు మంగళవారం నారాయణరావుపేట గ్రామపంచాయతీల్లో జరిగిన గ్రామసభలో 417 ధరఖాస్తులను లబ్దిదారుల నుండి స్వీకరించినట్లు దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్‌రావు విలేకర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రజిని, ఆర్‌ఐ ఆదినారాయణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన బ్రిలియంట్ టాలెంట్ టెస్ట్ బహుమతి ప్రధానోత్సవం

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల ంలోని బ్రిలియంట్ విద్యాసంస్థలు నిర్వహించిన బ్రిలియంట్ మెగా టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై రాజ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ .. విద్యార్థి దశలో ఉన్న సమయంలోనే విద్య యొక్క ప్రాధాన్యతను తెలుసుకుని కష్టడి చదివి మీ మీద ఉన్నో ఆశలు పెట్టుకుని మీ భవిష్యత్తు బాగుండాలని భగవంతుడు మీ కంటే మీ శ్రేయస్సును కోరే మీ తల్లిదండ్రలకు మీ కోసం ప్రతి క్షణం తపన పడే మీ పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు. బ్రిలియంట్ ఇంటర్‌మీడియట్ విద్యార్థులకు కూడా భవిష్యత్తులో విలువలతో కూడిన సూచనలు ఇచ్చారు. ఇలాంటి కాంపిటీషన్స్ పెట్టడం వలన విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించే అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరం బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్‌ఆర్ మాట్లాడుతూ .. విద్యతో పాటు క్రీడలు కూడా మానసిక సామర్థ్యాన్ని పెంచడానికి ఎంతో ఉపయోగపడుతుందని, విద్యార్థుల్లో చురుకుదనం ఉంటుందని తెలియజేశారు. అనంతరం ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, దృతీయ బహుమతులను ప్రధానం సాధించిన కే.వల్లి శ్రీ అలివేణి విజయ, సీనియర్ విభాగంలో కే.చతురవత్సల్, తృతీయ బహుమతి సీనియర్ విభాగంలో జీ.మోనిష్‌ఐరి, జూనియర్ విభాగంలో మొదటి బహుమతి జీ.శాన్వి, ద్వితీయ బహుమతి డీ.సింహావర్ధన్‌రెడ్డి, తృతీయ బహుమతి కే.సురేంద్రచారిలకు ప్రధానం చేశారు. బ్రిలియన్ మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో ఆరవలి హౌస్ క్రికెట్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. రన్నర్స్‌గా ఉదయగిరి హౌస్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఎస్సై రాజ్‌కుమార్, బ్రిలియంట్ చైర్మన్ బీఎన్‌ఆర్, ఉపాధ్యాయులు అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన మండల నాయకులు





*తల్లాడ, జనవరి 2, ప్రభాతవార్త*

రెవెన్యూ శాఖ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తల్లాడ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎర్రి నరసింహారావు, మణుగూరు తహశీల్దార్ వేమిరెడ్డి రాఘవరెడ్డి జ్ఞాపిక అందజేసి సన్మానించారు. నారాయణపురంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి గృహంలో జరిగిన కార్యక్రమంలో వారు మంత్రిని కలిసి మండల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అలాగే నీటి సంఘం మాజీ అధ్యక్షుడు అనుమోలు బుద్ధిసాగర్ వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఖమ్మంలో కలిసి అభినందనలు తెలిపారు.

## రమణమ్మను పరామర్శించిన పిడమర్తి రవి

*తల్లాడ, జనవరి 2, ప్రభాతవార్త*



తల్లాడ మాజీ ఎంపిటిసి సరికొండ రమణమ్మకు ఇటీవల కాలికి గాయమై బాధపడుతుండగా ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి పరామర్శించారు. మంగళవారం ఆమె ఇంటికి వెళ్ళి గాయపడటానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రి నరసింహారావు, సరికొండ అప్పలరాజు పాల్గొన్నారు.

## రెవెన్యూ కార్యదర్శిని కలిసిన విఆర్ఏలు



*తల్లాడ, జనవరి 2, ప్రభాతవార్త*

వీఆర్ఏలను ఇటీవల సర్దుబాటు పేరుతో జిల్లాలో పనిచేస్తున్న వారిని వేరే జిల్లాలకు మార్చారని కొందరు ఐడిలు రాకముందే ఆగస్టు నుండి డిసెంబర్ నెలలో పదవీ విరమణ పొందే అవకాశం ఉన్నందున తక్షణమే వీఆర్ఏల సమస్యలపై స్పందించాలని రెవెన్యూ కార్యదర్శి నవీన్ మిట్టల్‌ను వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు పాషా, శ్రీనివాసరావు, కోటా శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు పాషా కలిసి వినతిపత్రం సమర్పించారు. జిల్లాలో 87 మందికి పోస్టింగ్‌లు ఎలార్ట్‌మెంట్ కాని వారికి పోస్టింగ్ ఇప్పించాలని సర్దుబాటులో మూడు కేటగిరిలలో ఇతర శాఖలకు వెళ్ళిన ఉద్యోగులకు తిరిగి రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లోకి మార్చాలని జేఏసి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించగా సానుకలంగా స్పందించినట్లు కోటా శ్రీనివాసరావు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంబరాలు

*చర్ల ప్రభాతవార్త:*

మాజీ ఎంఎల్ఏ, డిసిసి అధ్యక్షుడు పొదెం వీరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సబరాలు జరుపుకున్నారు. ఆ పార్టీ సీనియర్ నాయకులు గుండేపూడి భాస్కర రావు, బండారు రామకృష్ణలు కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పొదెం వీరయ్య గెలిచిన, ఓడినా ప్రజల మనిషని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం తపించే నాయకుడు అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వందరోజుల్లో అమలు చేస్తుందని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తు దారులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీ, జవ్వాది రవికుమార్, బండివేణు, శేశెట్టి సాంబశివరావు, మేడిచర్ల కుమార్, భద్రం పండు, పెద్దిరెడ్డి, అవుల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా గ్రామసభలు దోహదపడాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



*తల్లాడ, జనవరి 2, ప్రభాతవార్త*

ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా ఈ గ్రామసభలు దోహదపడాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కోరారు. మంగళవారం నారాయణపురంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తొలిసారిగా ఎన్నికల



మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజలకు అందించడం కోసం వినూత్నంగా ఒకే దరఖాస్తులో ప్రజలకు అర్థమయ్యేలా రూపకల్పన చేయటం జరిగిందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరు, పేదలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణితో పాటు పలువురు సన్మానించి, స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఈఓ వై. సువర్ణ ఉమ, ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, ఏఓ ఎండి. తాజుద్దీన్, ఏఈ అశోక్, నాయకులు దగ్గుల రఘుపతిరెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, నాయకులు వడ్డే రామారావు, బొడ్డు రామలక్ష్మణ్, మొక్కా బసవయ్య, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు తహశీల్దార్ వి. రవికుమార్ ఆధ్వర్యంలో ముద్దునూరు, కేశవాపురం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు.

## దరఖాస్తుల స్వీకరణ



*పినపాక, జనవరి 02, ప్రభాతవార్త*

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎంపిడిఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావును కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు మాట్లాడుతూ మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో 325 దరఖాస్తులు వచ్చాయని, వీటిన్నింటిపై సమగ్రంగా అధికారులచే విచారణ జరిపి అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరేలా కృషి చేస్తామని అన్నారు. మండలంలో అన్ని పంచాయతీల ప్రజలు ప్రజా పాలన దరఖాస్తుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

*మరిపెడ,జనవరి2,ప్రభాతవార్త*

అభయహస్తంలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటి సంక్షేమ పథకాలను అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో ధన్‌సింగ్ అన్నారు. మంగళవారం అబ్బాయిపాలెం గ్రామంలో ధరఖాస్తులను స్వీకరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటిలు మహాలక్ష్మి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత వంటి పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆర్ధికంగా స్థిరపడాలన్నారు.




## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



*బోనకల్, జనవరి 02, ప్రభాతవార్త*

మండలంలోని రాపల్లి గ్రామంలో రాపల్లి అంబేద్కర్ నగర్‌లో సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో వృద్ధులకు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. నిర్మల్ జిల్లా, నిర్మల్ మండలం పంచాయతీ అధికారి ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు ఇరువురు కలిసి పంపిణ చేశారు.

## యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



*బోనకల్, జనవరి 02, ప్రభాతవార్త*

టిఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఆర్‌సి ఎదుట మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి మరింత కృషి చేయాలని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పోరాట పటిమతో ముందుకు సాగాలని ఉపాధ్యాయ లోకానికి పిలుపునిచ్చారు. నూతన ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగానికి అత్యధిక బడ్జెట్ కేటాయించి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు ప్రీతం, ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, జిల్లా నాయకులు సద్దాబాబు, ఉపాధ్యక్షులు చంద్రప్రసాద్, కోశాధికారి కె.రమేష్, మండల నాయకులు పి.గోపాలరావు, బి.సౌభాగ్యలక్ష్మి, పుల్లారావు, టి.లక్ష్మి, పి.నర్సింహారావు, చిన్న రంగారావు, చెన్నారావు, శ్రీను నారాయణ, నిర్మల పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ

*బోనకల్, జనవరి 02, ప్రభాతవార్త*



మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తులను మంగళవారం గ్రామసభ ద్వారా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ ఎంపిడిఓ, మండలాధికారులు, ఆళ్లపాడు పంచాయతీ కార్యదర్శి పరశురాం, ఆళ్లపాడు, గోవిందాపురం ఎంపిటిసి పారా శ్రీదేవి, సరంచ్ తిరుపతిరావు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఉపాధి హామీ పీల్డ్ అసిస్టెంట్, షేక్ సైదాబీ, ఆళ్లపాడు గ్రామ శాఖ అధ్యక్షులు బుంగ రాములు, బిసిసెల్ మండలాధ్యక్షులు కందుల పాపారావు, మండల నాయకులు పారా వెంకట మోహన్‌రావు, తోటకూర వెంకటేశ్వరరావు, మందడపు రవి, మరీదు చిన్న ముత్యాలు, మరీదు వెంకట్రావ్, సొసైటీ డైరెక్టర్ మరీదు వీరబాబు, మైనార్టీ నాయకులు షేక్ నాగుల్ మీరా, ఎస్‌కె సర్దార్, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు వేల్పుల రమేష్, వేల్పుల ప్రభాకర్, మరీదు ప్రసాద్, మరీదు రోశయ్య, నర్సింగుల నరేష్, బండి గోపి, మరీదు వేణు, తోటకూర మనోహర్, మరీదు నవీన్, బండి ఊపి సిత్తారి, అంకురాజు కాలసాని ఐతం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు ఎమ్మెల్సీ ఇవ్వాలి

**-సినీ నిర్మాత, దర్శకుడు పాకాలపాటి విజయవర్మ**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*



కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్సీ సీటును కేటాయించి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దుమ్ముగూడెం మండలం చెరుపల్లి గ్రామానికి చెందిన సినీ నిర్మాత, దర్శకుడు పాకాలపాటి విజయవర్మ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే పొదెం వీరయ్య జన్మదినం సందర్భంగా మంగళవారం హైద్రాబాద్ మాజీ ఎమ్మెల్యే వీరయ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విజయవర్మ మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం నిజాయితీగా పనిచేసిన నాయకుడు అని, జయపజయాలకు అతీతంగా ప్రజల్లో మమేకమై ఉండే నాయకుడు అని పొదెం వీరయ్య లాంటి సీనియర్ నాయకుడికి సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఏ జలీల్, ఖాజా బలరాం, తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌కు దక్కిన అరుదైన గౌరవం

*అశ్వాపురం,జనవరి02,ప్రభాతవార్త.*



అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న యట శ్రీనివాసరావు(1845) అరుదైన గౌరవం దక్కింది. నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్రప్రభుత్వం తెలంగాణ సేవాపథకంతో పాటు 20వేల రూపాయల పారితోషికం ప్రకటించింది. ఈ సందర్భంగా శ్రీనివాస్‌కు సీఐ రవీందర్ ఎస్సైలు సురేష్ తిరుపతిరావు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## గడప గడపకు అయోధ్య రామసేవిత అక్షింతలు

*అశ్వాపురం,జనవరి02,ప్రభాతవార్త.*

శ్రీ రామభక్త హనుమాన్ ఆధ్వర్యంలో అయోధ్య రామసేవిత అక్షింతలను మంగళవారం అశ్వాపురంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గడప గడపకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత శ్రీరామ భక్త హనుమాన్ మహిళా భక్త బృందం పాల్గొన్నారు.



## అధికారులు అంకిత భావంతో పనిచేసి జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగాన నిలపాలి

**- కలెక్టరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు**

*కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:*

ప్రభుత్వ మార్గదర్శకాలు, లక్ష్యాలను అనగుణంగా అన్ని శాఖల అధికారులు అంకిత భావంతో పనిచేసి జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగన నిలిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నూతన సంవత్సర కేక్ కట్ చేసి జిల్లా ప్రజలకు శుభాకాక్షలు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయడంలో అన్ని శాఖల అధికారులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ శాఖలకు కేటాయించిన లక్ష్యం మేరకు




విధులు నిర్వహిస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూధన్‌రావు, జెడీప సీఈవో విద్యాలత, అన్ని శాఖల అధికారులు, జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, గెజిటెడ్ యూనియన్ అధ్యక్షుడు సంగం వెంకటపుల్లయ్య, టీఎన్‌జీవో నుంచి రామారావు, రెవెన్యూ ఉద్యోగులు అందరూ కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# అర్హులకు పథకాలు అందించడమే లక్ష్యం

**గత ప్రభుత్వం దోచుకుని దాచుకోవడమే పనిగా పెట్టుకుంది**

**నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

*పినపాక, జనవరి 02, ప్రభాతవార్త*

రాష్ట్రంలో ప్రతి పేదవాడికి, అర్హులందరికీ ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలో మంగళవారం విస్తృతంగా పర్యటించిన ఆయన సింగిరెడ్డిపల్లి పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని గ్రామసభ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం, నాయకులు దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఎన్నికల హామీలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల హామీలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమాలు జనవరి 6వ తేదీ వరకు ఉంటాయని, ప్రభుత్వ అధికారులే నేరుగా ప్రజల వద్దకు వచ్చి సంక్షేమ పథకాలు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. ప్రజా పాలన గ్రామ సభలలో




మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ అర్హత గల ప్రతి ఒక్కరూ వృద్ధాప్య పింఛనుల, గ్యాస్ రేషన్ కార్డులు, పోడు భూమి పట్టాల గురించి ప్రతి ఒక్క సమస్యలను ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు పెట్టుకోవాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేయడానికి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళ్లేలా కృషి చేస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా మణుగూరు ప్రజా భవన్‌లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎలాంటి అవసరం వచ్చినా నేరుగా తనను కలవాలని ప్రజలకు సూచించారు. గెలుపుకోసం కృషి చేసిన కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని కాపాడుతామన్నారు. ఇటీవల భారీ వర్షాల కారణంగా దేవనాగరం, మద్దులగూడెం గ్రామాల మధ్యలో కోతకు గురైన ప్రధాన రహదారిని పరిశీలించి వెంటనే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జానంపేట పంచాయతీలో అనారోగ్యంతో మృతి చెందిన పలువురు బాధిత కుటుంబ సభ్యులను స్వయంగా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మి రూపవతి, ఎంపిడిఓ చంద్రశేఖర్, తహసీల్దార్ వీరభద్రప్రసాద్, ఎంపిఓ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షులు కొరసా ఆనంద్, సర్పంచులు తోలెం కళ్యాణి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు రామనాథం, సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సంజీవరెడ్డి, గట్ల శ్రీనివాసరెడ్డి, గీదా సాయి, పేరం వెంకటేశ్వరరావు, పరిమి వెంకటేశ్వరరావు, ఉడుముల రవీందర్ రెడ్డి, గుంటుపల్లి భిక్షపతి, తోలెం అర్జున్, మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమబోర్డులో కానుకలను పెంచి ఇవ్వాలి

*ములకలపల్లి, జనవరి 2 ప్రభాతవార్త :*

సంక్షేమబోర్డులో ప్రసూతి కానుక రూ.లక్ష, వివాహానికి రూ.2లక్షలు, మరణానికి రూ.10లక్షలు కానుకలు పెంచి ఇవ్వాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మూకమామిడి ప్రాజెక్టు వద్ద ఆ సంఘం, సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశానికి హాజరై మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచి ఇవ్వాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ భవన నిర్మాణ కార్మికులందరికీ మోటారుసైకిల్ ఇస్తామని చెప్పి కార్మికులను మోసం చేసిందని, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు మోటారుసైకిల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా లేబర్ ఆఫీస్‌లో కార్మికులను




అధికారులు వత్తిడిచేస్తే సహించబోమని హెచ్చరించారు. భవన నిర్మాణ కార్మికులకు షెడ్డు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల అర్జున్, కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఉప్పతల నర్సింహారావు, సీఐటీయూ మండల కన్వీనర్ నిమ్మల మధు, బుగ్గ వెంకటనరసమ్మ, సంఘం అంజమ్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఒరుగంటి శ్రీను, అధ్యక్షులు సూరం పుల్లారావు, కోండ్రు నాగరాజు, సహాయ కార్యదర్శి పొక్కిలి దానియేలు, కొడిమె నర్సింహారావు, కొడిమె వీరభద్రం, సంగు శ్రీను, భూక్యా భద్రు, పాశం రాంబాబు, వేముల శ్రీను, కొంగల శ్రీను, పొక్కిలి సుధాకర్ పాల్గొన్నారు.

## శ్రమజీవులు విముక్తి కోసం నిరంతరం శ్రమించిన బర్ధన్

**- ఘనంగా ఏబీ బర్ధన్ 8వ వర్ధంతి**

లక్ష్మీదేవిపల్లి, జనవరి 2 - ప్రభాతవార్త:



శ్రమజీవుల విముక్తి కోసం నిరంతరం శ్రమించిన ఏబీ బర్ధన్ ఆశయాలకు నేటితరం నాయకులు, కార్యకర్తలు పునరంకితం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి బర్ధన్ 8వ వర్ధంతిని మంగళవారం సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో నిర్వహించారు. తొలుత బర్ధన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 16 ఏళ్ల వయస్సులోనే భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా చేరి అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించాడన్నారు. నాగ్‌పూర్‌లో బలమైన ట్రేడ్ యూనియన్ ఉద్యమం నిర్మించాడని, నగర పార్టీ విదర్భప్రాంత పార్టీ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషిస్తూ రహస్య జీవితం గడిపాడన్నారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి మురళి, మాతంగి లింగయ్య, లక్ష్మీనారాయణ, వేల్పుల భాస్కర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన వీరయ్యకు సన్మానం

కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:



స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన చిలకబత్తిని వీరయ్యను మంగళవారం స్వేరోస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. స్వేరోస్, బీఎస్పీ నాయకులు ఆధ్వర్యంలో శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్, స్వేరోజ్ జిల్లా అధ్యక్షుడు హరిబాబులు మాట్లాడుతూ... 2012లో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చైర్మన్‌గా స్థాపించిన స్వేరోస్‌లో 2012లో చేరి స్వేరో భావజాలాన్ని మారుమూల గ్రామాలకు విస్తరించేందుకు విశేష కృషి చేసిన వీరయ్య అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులు కావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో శనిగరపు నిరంజన్ కుమార్, నాగుల రవికుమార్, శ్రీను, లోకేష్, సందెల సందీప్‌లు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించిన ఉద్యమకారులు

కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపానికి మంగళవారం నివాళులర్పించారు. ఖమ్మంలోని ఎంఎన్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సమావేశం బుధవారం జరగనుందని, తెలంగాణ ఉద్యమకారులు భవిష్యత్ కార్యాచరణ పేరుతో సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సభకు తెలంగాణ ఉద్యమకారులు ప్రొఫెసర్ కోదండరాం, గాదె ఇన్నయ్య, డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు హాజరవుతారని అన్నారు. ఈ సమావేశంలో చీకటి కార్తీక్, నవతన్, సురేష్, వల్లాల భరత్, జాడి మంజుల పాల్గొన్నారు.



## మండలంలో నాల్గవ రోజు కొనసాగిన ప్రజాపాలన గ్రామసభలు

లక్ష్మీదేవిపల్లి, జనవరి 2 - ప్రభాతవార్త:

మండలంలో గత నెల 28వ తేదీ నుంచి ప్రారంభమైన ప్రజాపాలన గ్రామసభలు నాల్గవ రోజు మంగళవారం కూడా కొనసాగాయి. మొత్తం ఐదు పంచాయతీల్లో జరిగిన గ్రామసభల్లో 2092 ధరఖాస్తులను అధికారులు స్వీకరించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సకినాల రమేష్ తెలిపారు. మొత్తం ఇప్పటి వరకు 6188 ధరఖాస్తులను స్వీకరించినట్లు చెప్పారు.

## ప్రజాపాలన సభలు విజయవంతానికై అధికారుల కృషి అభినందనీయం: కొత్వాల

పాల్వంచ, జనవరి 2 - ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం ఏర్పాటు చేసిన ప్రజా పాలన సభలు విజయవంతానికి అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని నాగారం, జగన్నాథపురం, సూరారం, పాండురంగాపురం సభల వద్ద కాంగ్రెస్ నాయకులు పర్యటించారు. అధికారులు ధరఖాస్తుదారులు, లబ్ధిదారుల పట్ల చూపిస్తున్న శ్రద్ధను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో అప్పారావు, పీఆర్ ఏఈ అనీల్, సీడీపీవో కనకదుర్గ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలె జానకీరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, నందా నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రికి నూతన సవత్సర శుభాకాంక్షలు

కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖా మంత్రి మల్లు భట్టి విక్రమార్కను ప్రజాభవన్‌లో తెలంగాణ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ గెజిటెడ్ యూనియన్ క్యాలెండర్‌ను ఆవిష్కరణ నిమిత్తం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరింపజేశారు. మోదుగు వేలాద్రి, ఎస్‌కే సైదులు, కృష్ణారావు, మోదుగు వెంకటేశ్వరరావు, వై.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా బాలరాముని పూజలు

కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:



అయోధ్యలో నిర్మిస్తున్న రామ మందిరం ఓ బాలరామునికి పూజలు చేసినటువంటి అక్షింతలు దేశ వ్యాప్తంగా ప్రతీ ఇంటికి కూడా పంపిణీ చేయడం జరుగుతోంది. ఇందులో భాగంగా కొత్తగూడెంలోని పెద్దబజార్, చిన్నబజార్, నేతాజీ మార్కెట్‌లో ప్రతీ ఇంటికి అక్షింతలను అందించారు. బీఆర్ఎస్ నేత కోనేరు సత్యనారాయణ, లక్ష్మణ్ అగర్వాల్, వీహెచ్‌పీ నుంచి దారా రమేస్, మార్వాడీ సంఘం అధ్యక్షుడు అవోక్ జాగ తదితరులు పాల్గొన్నారు.




## రామాంజనేయ కాలనీలో ప్రజాపాలన గ్రామసభ

చుంచుపల్లి, జనవరి 2 - ప్రభాతవార్త:



మండలంలోని రామాంజనేయ కాలనీలో ప్రజాపాలన గ్రామసభ మంగళవారం జరిగింది. జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బదావత్ శాంతిలు పాల్గొని పరిశీలించారు. ఈ పంచాయతీలో సుమారు 1200లకు పైగా గృహాలు ఉన్నందున రెండు రోజుల పాటు ఈ గ్రామసభ కొనసాగుతుందని చెప్పారు. సీఐ పెద్దన్నకుమార్, ఎస్సై ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్ కృష్ణ, ఎంపీవో గుంటి సత్యనారాయణ, చుంచుపల్లి ఎంపీటీసీ సరస్వతి ముక్తి, సర్పంచ్ సరిత జ్ఞానమూర్తి, వారునడ మెంబర్లు, కార్యదర్శి ఇందిరా, చుట్టుపక్కల పంచాయతీల కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది, అందరూ పాల్గొని ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు.

## జూలూరుపాడులో పర్మినెంట్ మార్కెట్ ఏర్పాటు చేయాలి

జూలూరుపాడు, జనవరి 2 - ప్రభాతవార్త:




మండల కేంద్రమైన జూలూరుపాడులో పర్మినెంట్ మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని సీపీఎం పార్టీ రాష్ట్ర నాయకుడు కాసాని ఐలయ్య అన్నారు. మండల పార్టీ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సీపీఎం పోరాటాల ఫలితంగానే సబ్ మార్కెట్ యార్డు నడుస్తుందని, పదేళ్ల కావస్తున్నా కనీస వసతులు కూడా కల్పించడంల ఏదని ఆరోపించారు. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో మార్కెట్ అధికారులు తక్షణమే దృష్టి సారించి రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పర్మినెంట్ మార్కెట్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో అన్నవరపు కనకయ్య, యాసా నరేష్, బానోత్ ఈశ్వర్, ఊడల వెంకటేశ్వర్లు, రాచబంటి కోటేశ్వరరావు, వలమల చందర్‌రావు, మధు, గడిదేశి కనకరత్నం, పెరిమల వెంకటేశ్వర్లు, రెడ్డిబోయిన గోవిందు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కంచర్ల

కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలను జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు మంగళవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందించారు.

# క్వార్టర్ ఫైనల్‌లో ఛత్తీస్‌గఢ్

## -రసవత్తరంగా సాగుతున్న నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు




**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:**
భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జరుగుతున్న 28వ నెహ్రూ కప్ తాళ్ళూరి భారతీదేవి స్మారక అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌లో కుంట స్పోర్ట్స్ క్లబ్, వైఎంసిసి ఇల్లందు జట్లు క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాయి. మంగళవారం జరిగిన ఉదయం మ్యాచ్‌లో న్యూస్టార్స్ జట్టుతో తలపడిన వైఎంసిసి జట్టు నిర్ణీత 13 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 145 పరుగులు చేశారు. ఈ జట్టులోని జివ్వాజి వెంకట శివ చరణ్ 8ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 41 బంతుల్లో 53 పరుగులు చేశాడు. 146 పరుగుల లక్ష్యం సాధించడానికి న్యూస్టార్ జట్టు బాట్స్మన్ తీవ్రంగా ప్రతయ్నం చేసారు. న్యూ స్టార్ జట్టులోని వంశి 21 బంతుల్లో 42, పాషా 25బంతుల్లో 34 పరుగుల్లో సాధించినా చివరకు 10 పరుగుల తేడాతో ఒటమి పాలయ్యారు, అర సెంచరీ సాధించిన వెంకట శివ చరణ్‌కు మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ప్రముఖ వ్యాపారవేత్త ఇండస్ట్రియల్ లిస్ట్ బి. హరిశ్చంద్ర నాయక్ అందజేశారు. మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్‌లో కుంట స్పోర్ట్స్ క్లబ్, భద్రాచలం ఫుట్‌బాల్ క్లబ్ జట్లు తలపడ్డాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన కుంట జట్టు నిర్ణీత 17 ఓవర్లలో 149 పరుగులు సాధించారు. ఈ జట్టులోని ఆకాష్ సింగ్ నాగ్ 2 సిక్సు, 3ఫోర్లు సాయంతో 28 బంతుల్లో 41 పరుగులు సాధించాడు. విజయానికి 150 పరుగులు చేయాల్సి న భద్రాచలం ఫుట్‌బాల్ క్లబ్ జట్టు 16.4 ఓవర్లలో 9వికెట్లు కోల్పోయి 82 పరుగులు సాధించి ఓటమి పాలయ్యారు. 41 పరుగులు సాధించిన ఆకాశ్ సింగ్‌కు ఇరవెండి మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీ మేన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమళ్ల బాలయోగి, కన్వీనర్ సలీంచ ఎస్‌డీ పాషా, గోపి, విజయ్ చందు, సుంకర శేషుబాబు, పామరాజు తిరుమల్ రావు, సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల సమయంలోనే రాజకీయాలు...

## - ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలనలో పాల్గొంటున్న చైర్‌పర్సన్

**కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:**
ప్రజాపాలనలో భాగంగా స్థానిక 6వ వార్డులో జరిగిన వార్డు సభకు మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ సందర్శించి ధరఖాస్తు దారులకు ఎటువంటి సందేహాలు ఉన్నా అధికారులు వివరించి ఎటువంటి తప్పులు దొర్లకుండా చూసుకోవాలని ఆదేశించారు. 6వ వార్డులో ఇపనపటి వరకు దాదాపుగా 600 ధరఖాస్తులు పంపిణీ చేయడం జరిగిందని, అందులో 581 మంది ధరఖాస్తేఉలు చేసుకున్నారని, వచ్చిన ధరఖాస్తులను త్వరిత గతిన విచారణ జరిపి సరైన లబ్దిదారులను గుర్తించి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 18, 26 వార్డుల్లో కూడా పర్యటించారు. మున్సిపల్ కమిషనర్ రఘు, టీం లీడర్ పబ్లిక్ హెల్త్ డీఈ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, మీడియా, పోలీసులు, వైద్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం : కొత్వాల

**పాల్వంచ, జనవరి 2 - ప్రభాతవార్త:**
రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళశారం పాల్వంచ మండల పరిధిలోని నాగారం, జగన్నాథపురం, సూరారం, పాండురంగాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభలలో కొత్వాల పాల్గొన్నారు. ప్రజలు పెడుతున్న ధరఖాస్తులను పరిశీలించారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం పాలన నడుసునతందని, ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీల అమలుకై కృషి చేస్తుందని అన్నారు. ప్రతి పథకాన్ని నిరుపేదలకు అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో అప్పారావు, పీఆర్ ఏఈ అనీల్, సీడీపీవో కనకదుర్గ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలె జానకీరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, నందా నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్నగౌడ్, బత్తుల వెంకటేశ్వరరావు, బాలినేని నాగేశ్వరరావు, ఎంపీటీసీలు భూక్యా శంకర్, మూడ్ ఉషారాణి, సర్పంచ్‌లు బానోత్ అనీత, రాజ్యా, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కారం దిశగా కృషి



## -ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

**చర్ల, ప్రభాతవార్త :**
భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు చర్ల పర్యటనలో భాగంగా మండలంలోని బీస్ రామయ్యనగర్ గ్రామస్తులు ఆహ్వానం పలికారు. ఈ మేరకు గ్రామంలోని చర్చిని సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుని శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామంలో నెలకొన్న కరెంటు, పోడు భూముల పట్టాలు సమస్యలను వారి దృష్టికి తీసుకురాగా సమస్యలను అతి త్వరలో పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చర్ల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సోయం రాజారావు, ప్రధాన కార్యదర్శి పోలిన లంకరాజు, ఎంపీపీ కోదండరామయ్య, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాస్‌రెడ్డి, సహాయ కార్యదర్శి ఆలం ఈశ్వర్, మండల యూత్ అధ్యక్ష, కార్యదర్శులు కాకి అనిల్, నెర్రబోయిన చంద్రశేఖర్, మహిళా నాయకురాలు పాశిగంటి దేవి, బోళ్ల వినోద్, ఎడ్ల రామదాసు, కుక్కడపు సాయి, సృజన్‌బాలు, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ పంజా రాజు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన వ్యాపారస్తులు

**కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:**
జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలను కొత్తగూడెం వర్తక వ్యాపారులు మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం కలెక్టరటేలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్ని కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొరిశెట్టి భవానీ ప్రసాద్, వర్తక వ్యాపారులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



## అర్హులందరు గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి ; ఎమ్మెల్యే పాయం

**కరకగూడెం,ప్రభాతవార్తః**
సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు..మంగళవారం మండల పరిధిలోని చిరుమళ్ల గ్రామపంచాయితీలో జరిగిన ప్రజాపాలన సదస్సులో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం కింద ఆరు గ్యారంటీ పథకాలపై ప్రభుత్వ ఏర్పాటుతోనే ముఖ్యమంత్రి తొలి సంతకం చేశారని తెలిపారు.గత పదేళ్లలో అన్ని వర్గాల వారు ఇబ్బందులు పడ్డారని ఉచిత విద్య,వైద్యం,నిరుద్యోగభృతి అమలు జరుగలేదన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పనివి కూడా చేస్తుందన్నారు.ప్రభుత్వం ఏర్పడగానే రెండురోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు.ప్రజాపాలన సదస్సులో 5 పథకాలు కోసం అర్హులందరు దరఖాస్తు చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు,ప్రజా ప్రతినిధులు,ఎంపీడీవో శంకర్,డిప్యూటీ తహసీల్దార్ సంధ్యరాణి,అధికారులు తధితరులు పాల్గొన్నారు..

# నేడు జిల్లాలో దరఖాస్తుల స్వీకరణ షెడ్యూల్ వివరాలు

**ఖమ్మం,జనవరి 2, ప్రభాతవార్త :** ప్రజాపాలన 5వ రోజు బుధవారం జిల్లాలో 21మండలాలు, 4 మున్సిపాల్టీల పరిధిలోని 116ప్రదేశాలలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా షెడ్యూల్ ప్రకారం మండల/గ్రామ /మున్సిపాల్టీలలో గ్రామ సభల నిర్వహణ జరుగుతుందన్నారు. ఉదయం షెడ్యూల్ 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు బోనకల్ మండలం రాయన్నపేట, బ్రాహ్మణపల్లి, చింతకాని మండలం పందిళ్ళపల్లి,, కోమట్లగూడెం, ఏన్కూరు మండల భద్రుతండా, శ్రీరాంగిరి, కల్లూరు మండలం వెస్టలోకవరం, కల్లూరు, ఎర్రబోయినపల్లి, కామేపల్లి మండలం రామకృష్ణాపురం, పింజరమడుగు, ఖమ్మం రూరల్ మండలం తెల్లంపాడు, గోళ్ళపాడు, కొణిజర్ల మండలం, గుండ్రాతిమడుగు, రాజ్యతండా, కూసుమంచి మండలం కూసుమంచి , నాయకన్‌గూడెం, పాలేరు, మధిర మండలం చిలుకూరు, మధిర మున్సిపాలిటీ 17వ వార్డు, 3వ వార్డు, ముదిగొండ మండలం బాణాపురం, ముదిగొండ, నేలకొండపల్లి మండలం, మండ్రాజుపల్లి, పెనుబల్లి మండలం విఎం బంజర, కొండ్రుపాడు, రఘునాథపాలెం మండలం బూడిదంపాడు, మంచుకొండ, వీఆర్ బంజర, సత్తుపల్లి, గాదెపాడు, గిద్దవారిగూడెం, తల్లాడ మండలం కలకొడిమ, తల్లాడ, తిరుమలాయపాతలెం మండలం మహ్మదాపురం , పిండిప్రోలు, ఏలువారిగూడెం, వేంసూరు మండలం కుంచపర్తి, అడసర్లపాడు, వైరా మండలం రెబ్బవరం, గరికపాడు, వైరా మున్సిపాలిటీ 9వ వార్డు, ఎర్రుపాలెం మండలం రాజుపాలెం, గోసవాడు గ్రామాల్లో మధ్యాహ్నం షెడ్యూల్‌లో 2గంటల నుండి సాయంత్ర 6గంటల వరకు బోనకల్ మండలం మోటమర్రి, కలకోట, చింతకాని, మండలం బస్వాపుర, నేరడ, ఏన్కూరు మండలం కేసుపల్లి, రేపల్లెవాడ, కల్లూరు మండలం ఈస్ట్‌లోకవరం, కల్లూరు, పెద్దకోరుకొండి, కామేపల్లి మండలం నెమలిపురం, పాతలింగాల, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్, పోలేపల్లి, కొణిజర్ల మండలం సింగరాయపాలెం, అమ్మపాలెం, కూసుమంచి మండలం కూసుమంచి, నాయకన్‌గూడెం, గురవాయిగూడెం, మధిర మండలం మోటూరుపేట, మధిర మున్సిపాల్టి 19వ వార్డు, 12వ వార్డు తముదిగొండ మండలం బాణాపురం, ముదిగొండ, నేలకొండపల్లి మండలం బోదులబండ, నాచేపల్లి, అనాసాగరం, పెనుబల్లి మండలం విఎంబంజర, గణేష్‌పాడు, రఘునాథపాలెం మండలం చిమ్మపూడి, లచ్చిరాంతండా, మూలగూడెం, సత్తుపల్లి మున్సిపాల్టి 13వ వార్డు , 16వ వార్డు, సత్తుపల్లి మండలం గౌరిగూడెం, గంగారం, సింగరేణి మండలం సింగరేణి, మాణిక్యారం, వెంకటయ్యతండా, తల్లాడ మండల బస్వాపురం, బిల్లుపాడు, తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తండా, పిండిప్రోలు, ఎదుళ్ళచెరువు, వేంసూరు మండలం బీరవెల్లి, రామన్నపాలెం, వైరా మండలం గొళ్ళపూడి, దాచపురం, వైరా మున్సిపాల్టీ 10వ వార్డు, ఎర్రుపాలెం మండలం కొత్తపాలెం, గుంటుపల్లి, గోపవరం గ్రామాల్లో ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఉదయం 33వ డివిజన్ గాంధీనగర్, 34వ డివిజన్ రంగనాయకులగుట్ట, 35వ డివిజన్ మోతినగర్, 36వ డివిజన్ గాంధీచౌక్, 37వ డివిజన్ కమాన్‌బజార్, 38వ డివిజన్ మోమినాన్‌బజార్, 42వ డివిజన్ రాజుదర్వాజ నిజాంపేటల్లో, మధ్యాహ్నం 33వ డివిజన్ మోతినగర్, 36వ డివిజన్ గాంధీచౌక్, 37వ డివిజన్ కమాన్‌బజర్, 38వ డివిజన్ ఖిల్లాబజార్, బికే బజార్, 39వ డివిజన్ మేదరబజార్, 40వ డివిజన్ మోమినాన్‌బజార్, 42వ డివిజన్ దాజదర్వాజ, నిజాంపేట ప్రాంతాలలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.



## ప్రజాపాలన దరఖాస్తులను ప్రజలకు అందుబాటు ఉంచాలి

**-అధికారులను ఆదేశించిన మేయర్ నీరజ**

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :** ఖమ్మం నగరంలోని 25,26వ డివిజన్ పరిధిలోని చర్చ్ కాంపౌండ్ కమ్యూనిటీ హాల్, గాంధీ పార్క్‌లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మంగళవారం నగర మేయర్ పూనుకొల్లు నీరజ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరేలా కృషి చేయాలని, ప్రజా పాలన కేంద్రాలకు వచ్చే ప్రజలకు ధరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈలు, ఏఈలు ఇతర అధికారులు, సిబ్బంది, స్థానిక డివిజన్ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-న్యాయమైన కోరికలను పరిష్కరించాలి**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** మంగళవారం ఖమ్మం మయూరి సెంటర్, తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం విద్యార్థి ఉద్యమ నాయకులు రడం సురేష్ గౌడ్, లింగనబోయిన సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. తెలంగాణ ఉద్యమంలో కేసుల పాలై, జైలు జీవితం గడిపిన అన్ని రాజకీయ పార్టీల విద్యార్థి, యువజన, మహిళ, ఉద్యోగ, ఉపాధ్యాయ, న్యాయవాద, ప్రజాసంఘాల, కుల సంఘాలలో పనిచేసిన వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కేసులు పాలై, జైలు శిక్ష అనుభవించినటువంటి ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం 250 చదరపు గజాల ఇంటి ఇస్తున్నట్లు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాబోవు కాలంలో ఉద్యమకారుల న్యాయబద్ధమైన కోరికలను నెరవేర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయాలని తెలంగాణ ఉద్యమకారులందరూ ప్రభుత్వాన్ని వేడుకొ న్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు రూ. 25వేల పెన్షన్ ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వ్యక్తిగత జీవితాలను, కుటుంబాన్ని వదిలి నిస్వార్థంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అనేక రోజులు జైల్లో మగ్గి జైలు



జీవితం గడిపిన ఉద్యమకా రులందరికీ న్యాయం చేయాలన్నారు. ప్రతి ఉద్యమకారుడికి కేటాయించిన 250 గజాల స్థలంలో ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల ఆర్థిక సాయం చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ కూరపాటి రంగరాజు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు షేక్ ఖాజా మియా, న్యాయవాద జేఏసీ చైర్మెన్ బిచ్చల తిరుమలరావు, మేకల సుగుణ రావు, పిడతల రామ్మూర్తి, బీఆర్ఎస్ నాయకులు దోకుపర్తి సుబ్బారావు, బొమ్మెర రామ్మూర్తి, పగడాల నరేందర్, బిచ్చల తిరుమల రావు, కూరపాటి రంగరాజు, షేక్ ఖాజా మియా, దోకుపర్తి సుబ్బారావు, బొమ్మెర రామ్మూర్తి, పగడాల నరేందర్, మంచి కంటే నరేష్, నందిగామ రాజ్ కుమార్, పాలకుర్తి కృష్ణ, కోడి రెక్క ఉమాశంకర్, బచ్చుల పద్మాచారి, బత్తుల సోమయ్య, ఆవుల అశోక్, శ్రీనివాస్, ఝాన్సీ, పుల్లయ్య, ఆజాద్, వరదా నరసింహారావు, సైదా, చామకూరి వెంకన్న, చెరుకుపల్లి నాగేశ్వరరావు, మిర్యాల నాగ రాజు, బత్తిని మధు గౌడ్, ఆసిఫ్, బురాన్, కొరివి ధనలక్ష్మి, రమాదేవి, అశోక్ సింగ్, గద్దల స్రవంతి, పుప్పాల రేణుక, రాయల శ్రీను, ఈదుల రాజేష్, టెంకటి సందీప్, దాసిరాం సాగర్, మమత, నాగులు మీరా, వీరుల వీరేందర్ పాల్గొన్నారు.






## అయోధ్య రాముల వారి అక్షింతల శోభయాత్రలో పాల్గొనండి

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** భక్త మహాశయులకు విజ్ఞప్తి శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానానికి అయోధ్య రాముల వారి అక్షింతలు చేరుకున్నాయి. నేడు ఉదయం దేవాలయం నుంచి అక్షతలు ఊరేగింపుగా బయలుదేరి శోభాయాత్ర నిర్వహిoచబడునని, కావున భక్తులందరూ కూడా అధిక సంఖ్యలో దేవాలయానికి 9:30 లోపు చేరుకోవలసిందిగా దేవస్థాన కమిటీ సభ్యులు కోరారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో వడ్డెబోయిన

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగ ంగా మంగళవారం స్థానిక 25వ డివిజన్‌లోని గాంధీ పార్క్ మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నర్సిం హరావు హాజరై, మాట్లాడు తూ.. ప్రజాపాలన కార్యక్ర మా న్ని ప్రజలంతా సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటిం చిన ఆరు గ్యారంటీ పథకాల ప్రయోజనాలను ప్రజలకు అందించడంలో ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వికాస్, డివిజన్ ప్రెసిడెంట్ దాసరి పూర్ణ, నాగిశెట్టి కృష్ణ, అనిశెట్టి గిరి, కందికొండ శ్రీను, మహమ్మద్ జానీ, కవి, ప్రేమ్, ఉపేందర్, ఎస్‌కే.జానీ, కే.కొండ రావ్, ఎం.భూషణం, ఆర్.కృష్ణ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 13వ అంబేద్కర్ క్రికెట్ టోర్నీ

**అశ్వాపురం,జనవరి02,ప్రభాతవార్త.** పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలమేరకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య సహకారంతో మల్లెలమడుగు క్రీడా ప్రాంగణంలో అంబేద్కర్ యూతన ఆధ్వర్యంలో ఈ నెల 5నుండి 13వ అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రథమ బహుమతి 30వేలు,ద్వితీయ బహుమతి 20వేల రూపాయలతో పాటు షీల్డులు అందజేయ నున్నట్లు తెలిపారు.మరిన్ని వివరాలకు 7569410477, 6305289361, 7569607393, 9381842460 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.




# కోతకు గురైన బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే పాయం

కరకగూడెం,ప్రభాతవార్త:

కరకగూడెం చిరుమళ్ల గ్రామాల మద్యలో గల పెదవాగు బ్రిడ్జి గతవర్షాకాలం అతిగా కురిసిన వానలకు కోతకు గురైన విషయం తెలిసిందే.సాదారణ ఎన్నికలకు ముందు బ్రిడ్జికి తాత్కాలిక మరమత్తులు చేపట్టారు.ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు కరకగూడెం మండలం చిరుమళ్ల గ్రామానికి రాగా ఆయాగ్రామాల ప్రజల విషయం ఆయనకు చెప్పారు.ఆయన బ్రిడ్జిని పరిశీలించి ఉన్నతాధికారులకు తెలియజేసి బ్రిడ్జికి శాశ్వత పరిష్కారం మార్గం చేపట్టేట్లు చూస్తామన్నారు.



ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన డీఎస్పీ ఎన్.వెంకటేష్

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 2 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మంగళవారం తన నివాసంలో పాల్వంచ డీఎస్పీ ఎన్.వెంకటేష్, సీఐ వినయ్‌కుమార్‌లు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీలకు దుప్పట్ల పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 2 :



మండలంలోని మారుమూల అడవుల్లో ఉన్న రేగులగండి, రాయనపేట వలస ఆదివాసీ గ్రామాల్లో మంగళవారం దానధర్మ ట్రస్టు ఆధ్వర్యంలో దుప్పట్లు అందజేశారు. ఆయా గ్రామాలకు వాహనాలు వెళ్లలేని రహదారులు ఉండటంతో స్వయంగా ఆయా గ్రామాలకు ట్రస్టు ఛైర్మన్ గంటా రాధ దుప్పట్లు నెత్తిన పెట్టుకుని నడిచి వెళ్లి వలస ఆదివాసీలకు దుప్పట్లు అందజేయడంలో గ్రామస్తులు ప్రత్యేకంగా ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వలస ఆదివాసీ గ్రామాల్లో సుమారు 200 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు తనకు సహకరించిన దాతలకు, ట్రస్టు సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళలకు చీరల పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 2 :

మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత పినపాక నియోజకవర్గం కో ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందజేశారు. అనంతరం నిరుపేద మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం సుధాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు బోనగిరి శివసైదులు, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు లతీఫ్, మండల నాయకులు కుంబం అంజయ్య, హుస్సేన్, శాంతకుమారి, ధనమ్మ, రాధ, ఉపేంద్ర, ప్రేమ్‌కుమార్, నాగరాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.




## వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలి

**-ఎమ్మార్పిఎస్ జిల్లా ఇంచార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 2 :



రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి షెడ్యూల్ కులాల ఏబీసీడీల వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పిఎస్ జిల్లా ఇంచార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్పిఎస్ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో చట్టబద్దత కల్పించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లను షెడ్యూల్ కులాల ఏబీసీడీ వర్గీకరణ జరిగిన తర్వాతనే నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. ప్రజల ధనంతో నెలకొల్పే ప్రైవేట్ పరిశ్రమల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ ముస్లీం మైనార్టీ ప్రజలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో కో ఇంచార్జి వంగూరి ఆనందరావుమాదిగ, బోయిళ్ల వెంకటేశ్వర్లు, ఈసంపల్లి కృష్ణ, మేకల లత, కొమ్ము హుస్సేన్, కొండయ్య, రాజలింగం, విక్రమ్, వెంకటేశ్వర్లు, రజిత, నర్సింహారావు, రవికుమార్, లక్ష్మన్‌రావు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## అండగా ఉంటాం

**-ఎస్ఎల్పీ ప్రమోషన్లు వెంటనే అందజేయాలి**

**-మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 2 :



అన్ని వేళల కార్మికులకు అండగా ఉంటానని, అన్ని సమస్యలు పరిష్కరిస్తామని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన మంగళవారం కొండాపురం మైన్ నందు జరిగిన ఏఐటీయూసీ విజయోత్సవ సభలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మిక వర్గం ఎర్రజెండాకు అండగా ఉందన్నారు. ఏఐటీయూసీ విజయం కార్మికుల విజయం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలకు కట్టుబడి ఉన్నామని కార్మికుల హక్కుల పరిరక్షణకు, సమస్త రక్షణకు కష్టపడి పని చేస్తామన్నారు. కొత్త సంవత్సరం ఎస్ఎల్పీ ప్రమోషన్లు కార్మికులు ఇవ్వాల్సిన యాజమాన్యం ఎలక్షన్ కోడ్‌తో ఆపిందన్నారు. జేబీసీసీఐ అగ్రిమెంట్‌కు ఎన్నికలకు సంబంధం లేదని నిలిపి వేసిన ఎస్ఎల్పీ ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. తొలుత న్యూఇయర్ కేక్ కట్ చేసి కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి నాయకులు రాంనర్సయ్య, ఆవుల నాగరాజు, సురేందర్, రవికుమార్, శ్రీనివాసరావు, శ్రీకాంత్, రాకేష్, నాగేశ్వరరావు, అరుణ్, వసంతరావు, అజిత్‌ఆలీ, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన డీఎస్సీ వెంకన్న

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 2 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును సోమవారం రాత్రి మణుగూరులోని తన నివాసంలో ప్రముఖ వ్యాపారి, సాయిదుర్గ లాడ్జి నిర్వహకులు, పట్టణ ప్రముఖులు బొడ్లపాటి వెంకన్న(డీఎస్సీ వెంకన్న) కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాయం

కరకగూడెం,ప్రభాతవార్త:



భద్రాద్రికొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల పరిధిలోని భట్టుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు బరపటి వెంకన్న పద్మ దంపతుల కుమారుడు సంపత్‌కుమార్ పావని వివాహ వేడుకకు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.

## ప్రజాపాలన గ్రామసభలకు అనూహ్యస్పందన

అశ్వాపురం,జనవరి02,ప్రభాతవార్త.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన మహాలక్ష్మి రైతుభరోసా ఇందిరమ్మ ఇండ్లు గృహజ్యోతి చేయూత గ్యారెంటీలను అమలు పరచేందుకు నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలకు ప్రజలనుండి అనూహ్య స్పందన అభిస్తుంది.ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మొండికుంటలో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభను ఎంపీపీ ముత్తినేని సుజాత కేక్ కట్ చేసి ప్రారంభించి గ్రామప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.మొండికుంటలోవున్న 902కుటుంబాలలో 733మంది వివిధ పథకాలకు దరఖాస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్ ఎంపీటీసీ కమటం నరేష్ ఎంపీడీఓ వరప్రసాద్ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరకి ప్రభుత్వ పథకాలు అందేలా చుడాలి : మడత దంపతులు



ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త2: అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత స్థానిక అధికారులపై ఉందని పట్టణ ఎనిమిదో వార్డు కౌన్సిలర్ మడత రమా,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ అధికారులను కోరారు.మంగళవారం వారి వార్డులో చేపట్టిన ఆరు గ్యారంటీల పథకం కార్యక్రమంలో పాల్గొన్న అమె మాట్లాడుతూ,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగ చేపట్టిని ప్రజాపాలన కార్యక్రమం ద్వార పేద ప్రజలకు అందించే ఆరు గ్యారంటీల పథకాలు అమలు చేసే దిశగ ప్రభుత్వం చోరవ చూపటం అభినందనీయమన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సోనియాగాంధీ రూపొందించిన ఆరు గ్యారీంటల సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమంచేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లో బృందాలుగా ఏర్పడిన అధికారులు సిబ్బంది,ప్రజలకు ఉచితంగ దరఖాస్తులుఅందజేసి వారి వద్ద నుంచి తిరిగి తీసుకోవటం జరుగుతుందన్నారు.పథకాల అమలు విషయంలో దళారులను నమ్మ వద్దని,ఇలాంటి వారు ఉంటే వారిపైకఠిన చర్యలు తప్పవన్నారు.ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో ఒకటైన మహిలలకు ఉచిత బస్ ప్రయాణం,ఆరోగ్య శ్రీ పథకం పరిధిని రూ.10లక్షలకు పెంచటంజరిగిందన్నారు.ఈ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ప్రజలకు అన్ని సౌకర్యలు కలిపించాలన్నారు.అదికారులు,ప్రజా ప్రతినిధులు సమిష్టిగాపనిచేయాలలిని ఎట్టి పరిస్థితిలో ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయవద్దన్నారు.వార్డు ప్రత్యేక అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# యూనియన్‌లకు అతీతంగా ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ డీ.వీ**

**-ఇల్లందు ప్రెస్‌క్లబ్ ఫోన్ డైరీ ఆవిష్కరణ**





ప్రభాతవార్త, ఇల్లందు అర్బన్: ఇల్లందు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్టు పసుమర్తి లక్ష్మణరావు ఆధ్వర్యంలో ముద్రించిన క్లబ్ సభ్యులు ఫోన్ డైరీ కార్డును ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ నాయకత్వంలో ముద్రించారు. ఈ మేరకు ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యుల ఫోన్ డైరీని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు చేతులమీదుగా మంగళవారం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రవీందర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి తంగిళ్లపల్లి శ్రీనివాసచారి, ఉపాధ్యక్షుడు కాపు సురేష్‌బాబు, సహాయ కార్యదర్శి జనహరాబి, ప్రచార కార్యదర్శి సలీం, సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. జర్నలిస్టులు సమస్యల పరిష్కారం కోసం సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తారని తెలిపారు. జర్నలిస్టులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని కూడా యూనియన్‌లకు అతీతంగా జర్నలిస్టులకు మంజూరు చేయడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే జర్నలిస్టులకు తమ సమాయ సహాకారాలు పూర్తిగా ఉంటాయని హామీ ఇచ్చారు.

# యుటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోరం

కామేపల్లి,జనవరి 2, ప్రభాతవార్త : ఉపాధ్యాయ హక్కుల సాధనలో ఉద్యమాల నేపథ్యం గల హక్కులు పోరాటాల స్పూర్తితో ఉద్యమించే ఉపాధ్యాయ సంఘం టీఎస్‌యుటీఎప్ అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం పేర్కొన్నారు. కామేపల్లి మండలం ముచ్చర్లలో 2024టీఎస్‌యుటీఎప్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ... ఉపాధ్యాయ పోరాటంలో



అగ్రగామి యుటీఎప్ అని క్యాలెండర్ ఆవిష్కరణ

చేయడం సంతోషమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసి, పాఠశాలలు కళకళలాడేలా చూడాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని కూడా అన్నారు. ఈ కార్యక్రమంలో యుటీఎప్ కామేపల్లి నాయకులు వల్లికొండ శ్రీనివాసరావు, ఎం నర్సింహారావు, నల్లమోతు శ్రీనివాస్, ఎస్ వెంకటేశ్వరస్వామి, కృష్ణ, నరేష్, సుల్తానా, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి మండలంలో జనరల్ వసతి గృహం ఏర్పాటు చేయాలి

**జిల్లాకు జనరల్ యూనివర్శటీ ఏర్పాటు చేయాలి....**

**ఎమ్మెల్యే కనకయ్యకు విన్నవించిన విద్యార్థి సంఘాలు**



కామేపల్లి, జనవరి 2, ప్రభాతవార్త : కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా జనరల్ హాస్టల్ ఏర్పాటు చేయాలనీ కళాశాల సమయాలకు అనుకూలంగా రవాణా సౌకర్యం కల్పించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు డిమాండ్‌ను తెలంగాణ అసెంబ్లీలో చర్చించాలని కోరుతూ పీడీఎస్‌యు, పీవైఎల్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలోని పీడీఎస్‌యు, పీవైఎల్ కార్యదర్శులు వెంకటేష్, రాకేష్‌లు పాల్గొని మాట్లాడుతూ... కామేపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను 2001-2002 విద్యా సంవత్సరంలో ప్రారంభించారు. కానీ ఈ కళాశాలకు మండలంలోని వివిధ గ్రామాల నుండి విద్యార్థినీ, విద్యార్థులు వచ్చుటకు గాను గత బీఆర్ఎస్ ప్రభుత్వం సరైన రవాణా సౌకర్యం కల్పించలేదన్నారు. కళాశాలకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలికలకు పీడీఎస్‌యు, పీవైఎల్ కమిటీల ఆధ్వర్యంలో గతంలో కలెక్టర్ ఆర్వీ కర్ణన్ 2019లో బీసీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో కాలేజీకి అనుబంధంగా కస్తూర్భిగాంధీ భవనంలో ఏఆర్పటు చేస్తే దానిని ఖమ్మం నగరానికి షిఫ్ట్ చేయడం దుర్మార్గమన్నారు. కొత్తగూడెం కేంద్రంగా మైనింగ్ యూనివర్శిటీ, భద్రాచలం కేంద్రంగా గిరిజన యూనివర్శిటీ ఖమ్మం కేంద్రంగా జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని వివిధ రూపాలలో విద్యార్థి యువజన సంఘాలు అనేక ఆందోళనలు చేస్తే అప్పటి ఉమ్మడి ముఖ్యమంత్రులు 2004నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, 2009ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో పాటు కిరణ్‌కుమార్ ముఖ్యమంత్రుల నుండి యూనివర్శిటీలు హామీలు ఇచ్చారన్నారు. కానీ స్వరాష్ట్రంలో కూడా కెజీ టూ పీజీ ఉచిత విద్యా ప్రభుత్వ యూనివర్శిటీ హామీ కోసం ఖమ్మం జిల్లా పీడీఎస్‌యు, వామపక్ష విద్యార్థి సంఘాలు ముఖ్యమంత్రి కేసీఆర్ నిలదీస్తే జైళ్ళకు పంపారని మండిపడ్డారు.




## జీఎం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త2: ఇల్లందు ఏరియా పరిధిలోని జేకే ఓసీ ప్రారంగణంలో ప్రాజెక్టు ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు అధ్యక్షతన నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జీఎం జాన్ ఆనంద్ కేక్‌కట్ చేసి అధికారులకు,సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు.అనంతరంజీఎం మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో కార్మికులతోపాటు,సిబ్బంది,అధికారులు ఆనందగ ముందుకు సాగాలని,ప్రమాదాలు లేని సింగరేణిగా కొనసాగాలనిరక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్య సాధన దిశగ ముందుకు సాగాలని అ భగవంతున్న ప్రార్ధించారు.ఈ కార్యక్రమంలో అధికారులు పులి పూర్ణచందర్‌రావు, చిన్నయ్య,శివప్రసాద్,సుధాకర్‌తదతరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సమస్యలు పరిష్కరించాలని కలెక్టరుకు వినతి



ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త2: గత ఏడాది కాలంగ పెండిగ్‌లో ఉన్న పీఆర్‌సీ బకాయిలు చెల్లించాలని ఇఫ్టూ అద్వర్యంలో మంగళవారం ఇఫ్టూ అనుబంధ కార్మిక సంగం అధ్వర్యంలోజిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలాను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగ అ సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి యాకుబ్‌షావళి మాట్లాడుతూ,వేతనం పై దారపడి జీవించే మున్సిపల్ కార్మికుల జీవితాలతో మున్సిల్ శాఖాధికారులు ఆడుకుంటున్నరన్నారు. గడిచిన 13 నెలలుగా పీఆర్సీ బకాయిలుఇవ్వటంలేదని,ఎన్ఎంఆర్ రిక్షా కార్మికుల పిఎఫ్ 2018 నుండి పీఎఫ్ జమకావటం లేదన్నారు.ఇల్లందు మున్సిపాల్టీకి కార్మికుల శ్రమ ములానే అనేకఅవార్డులు వచ్చాయన్నారు.ఇంతటి ఘనత సాధించిన కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందలు గురిచేయటం సరికాదన్నారు.సమ్యలు విన్నకలెక్టర్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నాయిని కృష్ణ, సంధ్య, ఉమా,ఎల్లబాయి ,లక్ష్మి,మీనా, సూజాత,రాజేశ్వరరావు పాల్గొన్నరు.

## కలెక్టరుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జీఎం

ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త2:



జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలాను ఇల్లందు సింగరేణి ఏరియా జీఎం జాన్ ఆనంద్ మంగళావారం మర్యద పూర్వకంగా అమె చాంబర్‌లో కలిసారు.కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందజేసి,శాలువాల కప్పి,మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇల్లందు ఏరియా సింగరేణి అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యమ్రంలో ఎస్ఓటు జీఎం మల్లారపు మల్లయ్య,ఎస్టేత్ అధికారి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## -అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు-ప్రజాపాలన గ్రామ సభలో ఎమ్మెల్యే జారె





*దమ్మపేట, జనవరి 2 ప్రభాతవార్త*

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మల్కారం, పట్వారిగూడెం, దమ్మపేట, అర్బన్ కాలనీలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో ఎమ్మెల్యే జారె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురి వద్ద పలు పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాల అందే విధంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ప్రతీఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 5 గ్యారెంటీలకు సంబంధించి దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. కాగా మల్కారం గ్రామంలో ఎమ్మెల్యే జారె కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. మల్కారం గ్రామంలో దాదాపు 45 సంవత్సరాల తరువాత కాంగ్రెస్ జెండా ఎగరవేయడం జరిగిందని నాయకులు తెలిపారు. పట్వారిగూడెంలో గ్రామ సభలో పాల్గొన్న జారె ఆర్టిసి బస్ ఎక్కి మహిళలతో మాట్లాడి ఉచిత ప్రయాణం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, తహశీల్దార్ ముజాహుద్దీన్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**6వ రోజు 4606 దరఖాస్తులు:**

6వ రోజు మండలంలోని జరిగి గ్రామ సభల్లో మొత్తం 4606 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. తొట్టిపంపు గ్రామ సభలో 450 కుటుంబాలకు గాను 486 దరఖాస్తులు, దమ్మపేటలో 3050 కుటుంబాలకు గాను 1852 దరఖాస్తులు, మందలపల్లిలో 1810 కుటుంబాలకు గాను 1036 దరఖాస్తులు, పట్వారిగూడెంలో 640 కుటుంబాలకు గాను



630 దరఖాస్తులు, మల్కారం గ్రామ సభలో 620 కుటుంబాలకు గాను 602 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

## విలీన గ్రామాలపై కెటిఆర్‌ది కపట ప్రేమ: జలగం ప్రవీణ్

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ అధికారం దూరమైందని బిఆర్ఎస్ నాయకులు విచక్షణ కోల్పోయి అధికార పార్టీ నాయకులు కేకే మహేందర్ రెడ్డిపై బిఆర్ఎస్ అనుచిత వ్యాఖ్యలు చేయడం పబ్బం గడుపుకోవడం కోసమేనని అన్నారు. మాట ఇస్తే కాంగ్రెస్ తప్పకుండా ఆ మాటను నెరవేరుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విలీన గ్రామాలను కాపాడుకుంటుందని అన్నారు. దయ్యాలు వేదాలు వలిస్తే ఎలా ఉంటుందో బిఆర్ఎస్ తీరు అలా ఉందని అన్నారు. బతుకమ్మ చీరల్లో దోపిడీ, ఇసుక దోపిడీ నిజం కాదా అని ప్రశ్నించారు. కేకే దోపిడీని ప్రశ్నిస్తున్నందుకే బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలో నియోజక వర్గంలోని బిఆర్ఎస్ దోపిడీ బట్టబయలు అవుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గుగ్గిళ్ల శ్రీకాంత్, మునిగల రాజు, పరుశ రాములు, చుక్క శేఖర్, సుద్దాల శ్రీనివాస్, వాసు, చోటు, శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు హారిక రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు రక్తదానం

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన కోడి బాబు శనివారం రోజున ప్రమాదానికి గురి కాగా, తలకు గాయాలై చంద్ర న్యూరో ఆసుపత్రి కరీంనగర్ లో చికిత్స పొందుతుండగా, చిన్న లింగాపూర్‌లో పని చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు హరిక్రిష్ణ రెడ్డి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆపదలో ఉన్న వ్యక్తికి రక్తదానం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయున్ని పలువురు అభినందించారు.

## ప్రజా పాలన వార్డు సభలు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

రామగుండం కార్పొరేషన్ పరిధిలో బుధవారం ఉదయం 33, 34, 35, 36 డివిజన్లలో, మధ్యాహ్నం 37, 39, 40 డివిజన్‌లలో ప్రజా పాలన వార్డు సభలు నిర్వహించనున్నట్లు రామగుండం నగర కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్ తెలిపారు, పరిపాలన కారణాల వలన బుధవారం నిర్వహించాల్సి ఉన్న 38వ డివిజన్ వార్డు సభను శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## పంచాయతీలో 4606 దరఖాస్తులు స్వీకరణ



*దమ్మపేట ఏజెన్సీ, జనవరి 2, ప్రభాతవార్త:*

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం దమ్మపేట గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామ సభలో 4,600 దరఖాస్తులు స్వీకరించామని ఎంపిడివో నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నిర్వహించిన గ్రామ సభలో తొట్టిపంపు గ్రామం నుండి 486 దరఖాస్తుల స్వీకరణ, దమ్మపేటలో 1882 దరఖాస్తులు, మందలపల్లి గ్రామంలో 1036, పట్వారిగూడెం గ్రామంలో 630, మాల్కారం గ్రామంలో 602 దరఖాస్తులతో మొత్తం 4606 దరఖాస్తులు స్వీకరించామని ఆయన తెలిపారు. బుధవారం నిర్వహించేసభలలో గ్రామస్థులందరూ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి సరైన సమయంలో వచ్చి దరఖాస్తులు అందజేయాలని కోరారు.

## నిరుపేదలకు వరం ప్రజా పాలన

*చందుర్తి, ప్రభాతవార్త.*

ప్రజా పాలన కార్యక్రమం నిరుపేదలపురం లాంటిదని, ప్రతి గడపకు సంక్షేమాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలం సనుగుల, ఎన్గల్, కిష్టంపేట గ్రామాల్లో మంగళవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజా పాలన సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు.




## ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న ఎంపిపి



*అశ్వారావుపేట రూరల్, జనవరి 2 ప్రభాతవార్త:*

మండలం పరిధిలోని నారంవారిగూడెం గ్రామ పంచాయతీలో జరిగిన అభయహస్తం ఐదు గ్యారెంటీలకు సంబంధించిన ప్రజాపాలన గ్రామ సభలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొన్నారు. మంగళవారం జరగిన ఈ సభలో పలు పథకాలపై ప్రజల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశల్దార్ కృష్ణప్రసాద్, సర్పంచ్ మనుగొండ వెంకటముత్యం, కార్యదర్శి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మండల నాయకులు



*దమ్మపేట, జనవరి 2 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణను మంగళవారం మండలానికి చెందిన పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎమ్మెల్యే స్వగ్రామమైన గండుగులపల్లిలో ఆయన నివాశంలో జారెను కలుసుకొని పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జారెను కలిసిన వారిలో అత్తులూరి పోశి, కొలిపాక సీతారామచంద్రమూర్తి, గొట్టపర్తి యోగానందం, ఎస్‌కె అబ్బాస్ అలీ(సైదా) తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

## మా సమస్యలు పరిష్కరించండి

*దమ్మపేట ఏజెన్సీ, జనవరి 2, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని అంకంపాలెం గ్రామానికి చెందిన ప్రజల సమస్యలు పరిష్కరించాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం జారె అన్న యువ సైన్యం కలిసి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె స్పందిస్తూ గ్రామ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే జారెకు జారె సైన్యం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాక రమేష్, కోండ్రు సాయి,పెనుబల్లి నరేష్, పూరం జయంత్,పెనుబల్లి రవి, నగేష్, శ్రావణ్, శ్రీను, నవీన్ తదితరులు పాలొగన్నారు.

# గ్రామ సభలలో దరఖాస్తుల వెల్లువ

**కారేపల్లి, జనవరి 2, (ప్రభాతవార్త) :**
6గ్యారంటీల అమలు కోసం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన సభలలో భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను మంగళవారం అందజేస్తున్నారు. మండల పరిధిలోని పోలంపల్లి, టేకులగూడెం, బోటితండా, బాజీ మల్లయ్యగూడెం, గిద్దవారిగూడెం, వెంకటయ్యతండా పంచాయితీలలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దవారిగూడెం గ్రామ సభలో 2కౌంటర్లు ఏర్పాటు చేయడంతో ప్రజలు తమ దరఖాస్తులను ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులకు అందజేశారు. గ్రామ సభలలో సహాయక సిబ్బంది ఏర్పాటు చేసి దరఖాస్తులు నింపడంతో లబ్దిదారులకు సులువుగా తమ దరఖాస్తు అందించే ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. గ్రామ సభకు ముందుగా ఆయా గ్రామ సభల బాధ్యులు సింగరేణి మండల





తహశీల్దార్ వంకాయల సురేష్‌కుమార్, ఎంపీడీవో ఎం చంద్రశేఖర్, డిప్యూటీ తహశీల్దార్ కె లక్ష్మీలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని చదివారు. ప్రసంగం అనంతరం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. మొదట ప్రకటించిన షెడ్యూలు మార్చడంతో గ్రామాలలో అధికారులు సదరు షెడ్యూల్‌కు అనుగుణంగా దరఖాస్తులను పంపిణీ చేస్తున్నారు. కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు గ్రామసభలను దర్శించి బందోబస్తు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయితీల సర్పంచులు నక్రునాయక్, భూక్యాకుమార్, ధర్మసోత్ మౌనిక, జరుపల బోడెమ్మ, పంచాయితీ కార్యదర్శులు కుమార్, ఉమారాణి, ఏకలక్ష్మీ, రాఘవేంద్ర, లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమాలతోనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం

**కారేపల్లి, జనవరి 2, (ప్రభాతవార్త) :**
ఐక్య ఉద్యమాలతోనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం అవుతాయని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్ నాగేశ్వరరావు మంగళవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల రేలకాయలపల్లిలో సంఘ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ.... గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు లేక 10ఏళ్ళుగా ఎదురుచూస్తున్నారని వారు వాపోయారు. కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో నూతన పోస్టులు మంజూరు చేయాలని, సీఆర్‌టీలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్టు ఉపాధ్యాయుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని, వారు డిమాండ్ చేశారు. టెట్ లేదనే కారణంతో నిలిచిపోయిన పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలని, బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని వారు కోరారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను



పరిష్కరించేందుకు పెద్దగా చొరవ చూపలేదని, అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు సంబంధించిన దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, 317జీవో కారణంతో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, పండిట్, పీఈటీ పోస్టుల అప్‌గ్రెడేషన్ సమస్యను పరిష్కరించాలని, అన్ని ప్రభుత్వ ఆస్పత్రిలో క్యాస్ లెస్ హెల్త్ కార్డులు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను తక్షణమే విడుదల చేయాలని, పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకొని పీఆర్సీ అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి బి మంగీలాల్, గంగాధర్, పాఠశాల హెచ్‌ఎం కె కాంతారావు, డి తార, జె సత్రాం, బి వెంకటేష్, బి పద్మ, సీహెచ్ వెంకటేశ్వర్లు, టీ మాన్‌సింగ్, డి వీరన్న, ఎం రాంబాబు, బి సత్రాం, జి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే ప్రజాస్వామ్య పాలన

## - ఆరు గ్యారంటీల అమలులో చిత్తశుద్ధి-గ్రామసభలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**కారేపల్లి,జనవరి 2, (ప్రభాతవార్త) :**
ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ వెనక్కు తగ్గదని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజాస్వామ్య పాలన సాధ్యమవుతుందని సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, మాజీ ఎంపీపీ బానోతు దేవుల నాయక్ మంగళవారం పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రారంభించిన పాలన గ్రామ సభలలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మండల పరిధిలోని వెంటయ్యతండా గ్రామ సభలో పాల్గొన్న అనంతరం వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 20రోజులలోనే ఎన్నికల హామీలైన 6గ్యారంటీల అమలుకు ప్రజా పాలన పేరుతో గ్రామసభలు నిర్వహించి, దరఖాస్తులు స్వీకరించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ది కనిపిస్తుందన్నారు. ఇప్పటికే ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు



ప్రయాణంతో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలందరూ ఆనందాలు వెలిబుచ్చుతున్నారని అన్నారు. ఇతర గ్యారంటీలను అమలు చేసేందుకు ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందే విధంగా ప్రజా పాలన పేరుతో నేరుగా దరఖాస్తులు తీసుకుని ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. దరఖాస్తుదారులకు పైసా ఖర్చు లేకుండా దరఖాస్తు ఫారంతో సహా అందజేసి అన్ని పథకాలకు ఒకే దరఖాస్తును ఏర్పాటు చేసి అందరి అధికారుల భాగస్వామ్యంతో దరఖాస్తులు స్వీకరించడం ద్వారా ప్రజలకు విలువైన సమయాన్ని మండల కార్యాలయాలకు వచ్చి దరఖాస్తు చేసుకునే వ్యయ ప్రయాసలకు అంతం కలిగించిందన్నారు. రాబోయే కాలంలో సైతం ఎన్నికలకు ముందు ప్రకటించిన విధంగా అన్ని రకాల హామీలను నెరవేర్చే రాష్ట్రంలో సువర్ణాక్షరాలతో కాంగ్రెస్ పాలనను లిఖిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు వాంకుడోత్ గోపాల్‌నాయక్, వెంకటయ్యతండా గ్రామ సర్పంచ్ బానోతు బూలి తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



**కారేపల్లి,జనవరి 2, (ప్రభాతవార్త) :**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని ప్రజా సేవే మా లక్ష్యమని తొడిదలగూడెం సర్పంచ్ బాణోత్ కుమార్, ఎంపీటీసీ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్‌లు మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పరిపాలన గ్రామ సభ మండల పరిధిలోని తొడిదలగూడెం గ్రామ పంచాయితీలో నిర్వహించారు. అనంతరం సర్పంచ్, ఎంపీటీసీలు గ్రామ సభను ప్రారంభించి స్వయంగా దరఖాస్తుదారుల దరఖాస్తులను పూర్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాదిరిగా సమగ్ర కుటుంబ సర్వేను పోలి ప్రజా పరిపాలన గ్రామ సభ ఉందని, సమగ్ర కుటుంబ సర్వే, ప్రజా పరిపాలన దరఖాస్తులలో ఉన్న సమాచారంతో లబ్దిదారులందరికీ పథకాల అమలును పారదర్శకంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన విధంగా అందించాలన్నారు. రేషన్ కార్డు లేని లబ్దిదారులు తెల్ల కాగితం పైన దరఖాస్తులు చేసుకుంటున్నారని వారందరి దరఖాస్తులను ప్రజా పరిపాలన దరఖాస్తులతో కలిపి పరిశీలించి అర్హులైన వారందరికీ మంజూరు చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అమలు కావాలని సూచించారు.

# ఆరు గ్యారంటీలు కచ్చితంగా అమలు



**వైరా, జనవరి02,(ప్రభాతవార్త):**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో సొసైటీ గోదాముల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆ వార్డు కౌన్సిలర్ ఫణితి ఉషా సైదులు మంగళవారం మున్సిపాల్ ఇంచార్జి కమీషనర్ కరుణాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన దరఖాస్తుల నమోదుకు వస్తున్న వార్డు ప్రజలకు కౌన్సిలర్ ఫణితి ఉషాసైదులు దగ్గరుండి వారితో ప్రజాపాలన దరఖాస్తులు పూర్తి చేయించి అధికారులకు అందిస్తున్నారు. ప్రతిఒక్కరికి దరఖాస్తులు పూర్తి చేసే విధానాన్ని కాంగ్రెస్ నాయకులు ఫణితి సైదులు ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ శ్రేణులు ప్రజాపాలన దరఖాస్తులదారులకు సహకరించి దరఖాస్తులు పూరినత చేసి అధికారులకు అందించారు. ఈ సందర్భంగా కౌనిసలర్ ఫణితి ఉషాసైదులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తుందని, ప్రతి పథకాన్ని ప్రజల ఇంటి ముందుకు అందించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేసిందని, రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమాలను ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్నారని తెలిపారు. ప్రతిఒక్కరూ ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆరు గ్యారంటీల పథకాలను పొందాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మాలతి, ఆర్పి ఆది రజిని, గద్దె నీరజ, నాగమణి, పలువురు మున్సిపాల్ వార్డు అధికారులు, మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు సేవకురాలిగా పనిచేస్తా:

## - మీ కష్ట,సుఖాల్లో తోడు .... నీడగా ఉంటా -ప్రజా పాలన సభల్లో ఎమ్మెల్యే డా.రాఘమయి






**సత్తుపల్లి, జనవరి 02, ప్రభాతవార్త:** వైద్య రంగంలో రెండు దశాబ్దాల పాటు ప్రజలతో మమేకమై సేవలందించానని, అదే తరహాలో రాజకీయంగా ప్రజలకు మరింత రెట్టింపు సేవలందించాలనే తపనతో మీ ముందుకు వచ్చానని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ అన్నారు. ప్రజలు నన్ను నమ్మి సామాన్యురాలినైన నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారని మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నెరవేరుస్తానని, మీ కష్ట సుఖాల్లో ఎప్పుడు తోడు నీడగా ఉంటానని ఎమ్మెల్యే డా. రాఘమయి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టిన అభయ హస్తం, 6 గ్యారెంటీల ప్రజా పాలన గ్రామ సభలో నాల్గవ రోజు మంగళవారం సత్తుపల్లి మున్సిపాలిటీలోని 10, 11, 19 వార్డులలో మరియు కిష్టారం గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ఎమ్మెల్యే డా. రాఘమయి పాల్గొని మాట్లాడారు. గ్రామ సభలకు ముందుగా తహసీల్దార్ కె. యోగీశ్వరరావు, ఎంపిడివో జయరామ్, ముఖ్యమంత్రి 6 గ్యారెంటీల అమలు అనే సందేశాన్ని ప్రజలకు చదివి వినిపించారు. అనంతరం పై గ్రామాలలో జరిగిన గ్రామ సభల్లో ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ ప్రజలు ఎన్నో ఏళ్లగా సమస్యలతో బాధ పడుతుంటే గత పాలకులు పట్టించుకోలేదని ప్రభుత్వంపై విరక్తి చెంది ప్రజలు మార్పు కావాలని కోరుకున్నట్లు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని, మీరు కోరుకున్నట్లుగానే పాలన జరుగుతుందని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 6 గ్యారెంటీలు అమలు చేస్తామని తొలుత రెండు పథకాలు అమలు చేశామని, మిగతా 4 గ్యారెంటీలు దశల వారిగా అమలు చేసి తీరుతామని దీనిలో భాగంగా గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నామని అమె అన్నారు. గ్రామ సభల్లో ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను అధికారులు టీమ్ వర్క్‌గా పని చేసి ప్రజలకు న్యాయం చే యాలని ఆమె అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కమున్సిపల్ కమిషనర్ కె సజాత, ఎంపివో టి. కృష్ణ, ఏపిఎం సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి గణేష్, కొత్తగూడెం సింగరేణిఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, సర్పంచ్, ఉప సర్పంచ్ చె ట్టుమాల రేణుకా ఈశ్వర్, కొలపనేని ధనుంజయ్,సత్తుపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, కౌన్సిలర్లు ఎ. విజయ నిర్మల, దూదిపాల రాంబాబు, కంటె నాగలక్ష్మి, ఎ స్‌కె. నాగులమీర, మందపాటి పద్మవతి జ్యోతి రవీంధర్ రెడ్డి, గ్రాండ్ మౌలాలి, కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు కొత్తూరు ప్రభాకర్‌రావు, గోలి ఉషారాణి శ్రీనివాసరావు, భత్తుల భరత్, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి

**సత్తుపల్లి, జనవరి 02, ప్రభాతవార్త:** సింగరేణిలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఎమ్మెల్యే డా. రాఘమయి అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీపిఐ నాయకులు దండు ఆదినారాయణ ఆధ్వర్యంలో ఆ పార్టీ అనుబంధ గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్,వైస్ ప్రెసిడెంట్ ధార భీమయ్య, ఫిట్ సెక్రటరీ గోదా నర్సింహారావులు నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యేని కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా గత నెల 27న జరిగిన ఎన్నికల్లో గుర్తింపు సంఘంగా గెలిచినందుకు ఏఐటియుసి నాయుకులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తె లిపారు. ఎన్నికల్లో నా గెలుపు కోసం నిరంతరం కృషి చేసిన మీ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. నిరంతరం మీ సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే రాఘమయిని కలిసిన వారిలో ఏఐటియుసి నాయకులు రామకృష్ణ ,యోబు, సూర్యప్రకాష్, కాగితం వెంకటేశ్వర్లు, మోతీ లాల్, శేఖర్, భరణిలు ఉన్నారు.





**ఎమ్మెల్యేని సన్మానించిన ఏఎస్‌డబ్ల్యూవో :** సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్‌ను నూతన సంవత్సరం సందర్భంగా ఆమె క్యాంపు కార్యాలయంలో ఏఎస్ డబ్ల్యూవో లక్ష్మి నారాయణ మరియు వార్డెన్‌లు బజ్జూరి వెంకటేశ్వరరావు, కృష్ణలు మర్యాధ పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# లంకాసాగర్‌లో గ్యారంటీ పథకాల దరఖాస్తు స్వీకరణ

**పెనుబల్లి, జనవరి 02, ప్రభాతవార్త** మండల పరిధిలోని లంకాసాగర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పరిపాలన అభయ హస్తం గ్యారంటీ పథకాల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ మంగళవారం పర్యవేక్షించారు. ప్రజా పరిపాలన కార్యక్రమంలో ప్రజల నుండి ఎటువంటి పక్షపాతం లేకుండా చూడాలని, ప్రజలకు దరఖాస్తులు పూర్తి చేసే ప్రక్రియ తెలపాలని ఈ సందర్భంగా దయానంద్ తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ ఆరు గ్యారంటీ పథకాలు అమలుచేయడమే మన కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులు గల ప్రజలం దరికీ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడవిమల్లేల సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, ఉప సర్పంచ్ గుంట్రు రమేష్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఏపిఎం నాగ పుల్లా రావు, విద్యుత్ ఎఈ భుజేందర్‌రావు, పిఆర్ డిప ఏపిడి శ్రీనివాస్, గ్రామ పంచాయితీ కార్యదర్శి నరసింహారావు, ఆనందరావు, రామకృష్ణ, తేళ్ళ రమేష్, ధర్మసోత్ లావణ్య పాల్గొన్నారు.



# సత్తుపల్లి వార్త

## డిసిసిబి బ్యాంక్ క్యాలెండర్ల ఆవిష్కరణ



**కల్లూరు, జనవరి 2, ప్రభాతవార్త** జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ తమ ఖాతాదారులకు, రైతులకు ప్రతి సంవత్సరం అందించే క్యాలెండర్లను సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కల్లూరు బ్రాంచి మేనేజర్ నాగళ్ళ రాణి మాట్లాడుతూ కల్లూరు మండల సెంట్రల్ బ్యాంక్ పరిధిలో ఉన్న రైతులకు అందించే కర్షక మిత్ర పథకం ద్వారా సుమారు రెండు ఎకరాల ఉన్న రైతులకు నాలుగు లక్షల నుండి అత్యధికంగా 10 లక్షల రూపాయల వరకు ఋణాలు ఇవ్వడం జరుగుతుందని, అదే విధంగా గోల్డ్ లోన్ గ్రాముకు రూ. 4,400 వరకు



అతి తక్కువ వడ్డీకి ఇవ్వడం జరుగుతుందని, సహకార లక్ష్మి పథకం క్రింద డిపాజిట్ లపై 465 రోజులకు గాను 7.6 శాతం వడ్డీ, సీనియర్ సిటీజన్లకు అదనంగా 0.5 వడ్డీని తమ బ్యాంక్ ద్వారా ఇస్తున్నట్లు దీనిని వినియోగదారులు, ఖాతాదారులు వినియోగించుకోవలని మేనేజర్ కోరారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సత్తి పుష్ప, సూపర్‌వైజర్ షేక్ జానిమియా, బ్యాంక్ సిబ్బంది షేక్ ఖలీద్, భాస్కర్, రైతులు పసుమర్తి మోహన్‌రావు, మాదాల వెంకటేశ్వరరావు, షేక్ కమ్లి, దార్ల నరసింహారావు, ఉప్పు సాంబయ్య పాల్గొన్నారు.

## పుల్లయ్య బంజర్‌లో ప్రజాపాలన గ్రామ సభ



**కల్లూరు, జనవరి 2, ప్రభాతవార్త** మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామ పంచాయితీనందు మంగళవారం సర్పంచ్ పెద్దబోయిన కృష్ణవేణి అధ్యక్షతన ప్రజాపాలనా గ్రామ సభ నిర్వహించారు. తహశీల్దార్ పులి సాంబశివుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిటిసి, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, ఏఓ రూప, ఏపిఎం రామారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ రమేష్, హెల్త్ సూపర్‌వైజర్ రామారావు, ఏపిఓ హేమమాలిని, సూపరెండెంట్ శర్మ, ఇతర మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయితీ కార్యదర్శి టి. నాగేంద్రబాబు, అంగన్‌వాడి, ఆశాలు, ఐకెపి సిబ్బంది, గ్రామ స్థాయి అధికారులు, గ్రామ పెద్దలతో పాటు కిష్టంశెట్టి ఏడుకొండలు, మాడిశెట్టి శ్రీనివాసరావు, జక్కు కృష్ణయ్య, బుర్రి వెంకట రామయ్య, రాచబంటి శ్రీనివాసరావు (వైఎస్), పెద్దబోయిన వెంకీ, బందెల రాధాకృష్ణమూర్తి, అబ్బూరి శ్రీధర్‌రావు, బోబోలు కృష్ణయ్య, రమేష్, బుర్రి వీరయ్యతదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంతోనే ప్రజల కలలు సాకారం

## -రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి- శ్రీనివాసరెడ్డికి ఘనస్వాగతం





*నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:*

ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటుతో ప్రజల కలలు సాకారమౌతాయని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. మంగళవారం మంగాపురం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభను ఆయన సందర్శించారు. ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాల కోసం గ్రామ ప్రజలు చేసుకున్న ధరఖాస్తుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజాపాలన గ్రామసభల ద్వారా ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు, పాలకులకు మధ్య సత్సంభందాలు ఏర్పడటంతో పాటు ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారమౌతాయని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం దోచిన సొమ్మును కచ్చితంగా తిరిగి రాబట్టుతామని ఆయన అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవానికి అన్ని సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన చెప్పారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ఆరు గ్యారెంటీ పథకాలను రానున్న వంద రోజులలో కచ్చితంగా అమలు చేస్తామని ఆయన చెప్పారు. అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ ఫలాలు అందిస్తామని ఆయన అన్నారు. ఈ నెల 6వ తేదీలోగా అర్హులైన పేదలు ఆరు గ్యారెంటీల పథకాల కోసం ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన చెప్పారు. నేలకొండపల్లిలో మినిస్టేడియంను ఏర్పాటు చేయాలని యువజన కాంగ్రేస్ నాయకుడు కొమ్మూరి నరేష్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందచేసారు. రాష్ట్ర మంత్రిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా నేలకొండపల్లి మండల పర్యటనకు రావడంతో కాంగ్రేస్ శ్రేణులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. నేలకొండపల్లి గ్రామం నందు



యువజన కాంగ్రేస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం వేడుకలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో విద్యాచందన, నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, ఎంపివో శివ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఎన్‌ఎస్‌పి డిఈ మన్మధరావు, మంగాపురం గ్రామ సర్పంచ్ భూక్య సుధాకర్, టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు, మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్‌లు బొడ్డు బొందయ్య, దోసపాటి కల్పన, మంగాపురం ఎంపిటిసి మెంబర్ తేజావత్ అరుణాబాయి, మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, మైసా శంకర్, వంగవీటి నాగేశ్వరరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, జెర్రిపోతుల అంజనీ, కొమ్మూరి నరేష్, తేజావత్ కోటేశ్వరరావు, కడియాల నరేష్, యెనికె జానకిరామయ్య, యడవల్లి నాగరాజు, వీరబాబు, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మద్దులపల్లిలో జెఎన్‌టియు నిర్మాణం జరిగేనా..?

## కాలేజీ తరలింపుపై మంత్రి మాటల్లో అంతర్యమేమిటి...?

*ఖమ్మం రూరల్, జనవరి 02, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మద్దులపల్లి గ్రామపరిధిలో నిర్మాణం జరుగుతున్న వ్యవసాయ మోడల్ మార్కెట్ నిర్మాణ పనులను రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం మద్దులపల్లిలో గల 171 సర్వేనెంబర్‌లో గల ప్రభుత్వ భూమిలో నిర్మాణం జరుగుతున్న నర్సింగ్ కాలేజిని పరిశీలించారు. అనంతరం జెఎన్‌టియు నిర్మాణం కోసం స్థల సేకరణ గురించి అధికారులతో సమీక్షించి నిర్మాణానికి ఎంత స్థలం అవసరం అవుతుందని అడిగి తెలుసుకున్నారు. 171 సర్వే నెంబర్‌లో 72 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, నిర్మాణానికి 50 ఎకరాలు అయితే సరిపోతుందని అధికారులు



మంత్రికి తెలియజేశారు. అదే సందర్భంలో కొంతమంది ఎస్సీలు తమ భూములు కోల్పోతున్నామని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై కలెక్టర్‌తో విచారించి న్యాయం జరిగేలా చూస్తానన్నారు. అదే సందర్భంలో మరోచోట స్థల సేకరణ చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో ఎస్సీలకు ఇచ్చిన 23 ఎకరాలు పోను ఇంకా 50 ఎకరాలు ఉంటుందని, ఇక్కడే కాలేజీ నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. 50 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంటే వేరేచోట స్థల సేకరణ చేయాలని మంత్రి అనడంలో అంతర్యం ఏంటని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ఎస్సీలకు ఇచ్చిన భూములను తిరిగి తీసుకోకూడదనే ఆలోచన మంత్రి పొంగులేటికి ఉన్నట్లయితే మద్దులపల్లిలో ప్రభుత్వ భూములు చాలా ఉన్నాయని, వారికి భూమికి కింద భూమి ఇచ్చి అక్కడ కాలేజీ నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

ఖమ్మానికి కూతవేటు దూరంలో ఉన్న మద్దులపల్లిలో జెఎన్‌టియు కాలేజి నిర్మించడం వల్ల ఖమ్మం నుండి హైదరాబాద్, కోదాడ టు కొరివి ఇలా అన్ని ప్రధాన రహదారులకు దగ్గరగా ఉన్న మద్దులపల్లిలో 171 సర్వే నెంబర్‌లో జెఎన్‌టియు కాలేజి నిర్మించడం వల్ల వివిధ జిల్లాల నుంచి చదువుకునేందుకు వచ్చే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని, మంత్రి పునరాలోచన చేసి కాలేజి నిర్మాణం మద్దులపల్లిలోనే చేపట్టాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## బద్ధి పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

*వేములవాడ, ప్రభాతవార్త.*

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కళ్ల శాఖ పెట్టి



వె ఖ క ం ౭ ల న ం తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసి పోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.




## దేశాభివృద్దిలో అందరు భాగస్వామ్యులు కావాలి:రవికుమార్



*నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:*

దేశాభివృద్దిలో ప్రజలు అందరు భాగస్వామ్యులు కావాలని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ పిలుపు నిచ్చారు. మంగళవారం

మూటాపురం గ్రామం నందు బిజేపి పార్టీ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బిజేపి శ్రేణులు ప్రజలు, అధికారులు చేత దేశాభివృద్దిలో భాగస్వామ్యం అయ్యే విధంగా అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా అధికార ప్రతినిధి విజయరెడ్డి, మూటాపురం గ్రామ సర్పంచ్ బాణోత్ రాంబాయి, ఉపసర్పంచ్ గుడిమళ్ళ వెంకటలక్ష్మి, వివిద ప్రభుత్వశాఖల అధికారులు, ఎస్‌బిఐ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ బలోపేతం కోసం కృషి చేయండి



*నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:*

బిఆర్‌ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు ఐక్యంగా కలిసి పని చేయాలని జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి వెల్లడించారు. మంగళవారం భైరవునిపల్లి నందు బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌లను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు మరికంటి రేణుబాబు, మండల, గ్రామ నాయకులు కనకబండి కనకరాజు, సీతారాములు, పెద్దపాక వెంకటేశ్వర్లు, వీరబాబు, రాజేష్, బొల్లం సత్యనారాయణ, అప్పయ్య, లింగం చంద్రయ్య, నర్సింహరావు, నాగేశ్వరరావు, మరికంటి బ్రహ్మం, సత్యం, కొత్త రాజేష్, పెద్దపాక శ్రీనివాసరావు, కార్తీక్ పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో లాప్టాప్ వితరణ




*వైరా, జనవరి02,ప్రభాతవార్త:*

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో బిటెక్ చదువుతున్న వైరాకు చెందిన ఆకాష్‌కు ఉన్నత చదువు నిమిత్తం లాప్టాప్ అందించారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులకు లాప్టాప్‌లే కాకుండా చదువు నిమిత్తం ఆర్థిక సహాయం లయన్స్ విద్యాట్రస్ట్ ద్వారా అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, డాక్టర్ కృష్ణచైతన్య, మద్దెల రవి, వుయ్యూరు రామకృష్ణ, ఏదునూరి సీతారాములు, వజినేపల్లి చక్రవర్తి, జాలా మహాలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలి

**-ప్రజాస్వామిక తెలంగాణ పునర్నిర్మాణానికై కాంగ్రెస్ సిద్ధంగా ఉండాలి**

**-సీపీఐ (మావోయిస్టు) కార్యదర్శి ఆజాద్**

**చర్ల, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలపై దృష్టి సారించి ప్రజాపాలన సభలను గ్రామ గ్రామాన ఏర్పాటు చేస్తుందని, మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలన్న ఆ పార్టీ నినాదంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టి ఉండొచ్చునని భద్రాద్రి కొత్తగూడెం - అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ మంగళవారం పత్రికలకు విడుదల చేశారు. ఆ ప్రకటన ఈ విధంగా .. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రజా పాలనలో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపించాల్సిన బాధ్యత ఆ పార్టీ నేతలపై ఉందని, బీఆర్ఎస్ వ్యతిరేక ఓట్లే కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి దోహదపడ్డాయని, వాస్తవానికి పోరాడి సాధించుకున్న తెలంగాణలో నీళ్ళు, నిధులు, నియామకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, అంతకంటే ముఖ్యమంత్రి ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసి ప్రజలను నిస్సహాయక స్థితిలోకి నెట్టిందని పేర్కొన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను పరిష్కారాకై పెద్ద మొత్తంలో ధరఖాస్తు చేసుకుంటున్నారని, వాటి పరిష్కారం కాంగ్రెస్ పార్టీపై ఉందని, ప్రజల నమ్మకాన్ని ఆ పార్టీ ఎంత వరకు నిలుపుకుంటుదో వేచి ఉండాలని లిఖించారు.



ఈ సందర్భంగా సీపీ ఐ మావోయిస్టు పార్టీ ఈ జిల్లాలో ఉన్న కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వస్తుందని, దుమ్ముగూడెం సీతమ్మప్రాజెక్టు నిర్మాణాలలో నిర్వాసితులైన ప్రలజకు పునరావాసం కల్పించాలని, గోదావరి పరివాహక ప్రాంతాల్లో ముంపు గ్రామాలకు ప్రజల సమస్యలను పరిష్కారించాలని, ప్రజాస్వామిక తెలంగాణ పునర్నిర్మాణానికై కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉండాలని, పౌర ప్రజాస్వామిక హక్కులను గ్యారెంటీ ఇవ్వాలని, ప్రజలకు సభలు సమావేశాలు జరుపుకునే స్వేచ్ఛ ఉండాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఎన్ఐఏ దాడులను, ఉపా చట్టాన్ని, దేశ ద్రోహ చట్టాన్ని రద్దు చేయాలని, అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టిన ఉద్యమకారులను బేషరత్తుగా విడుదల చేయాలని, దళితులకు దళిత బంధు అందరికి అందించాలని, ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఆదివాసీ ప్రాంతాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని, నిరుద్యోగ యువతీ, యువకులకు వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని మోసం చేసిందని, కాంగ్రెస్ పాలనలో దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని, పంటలు పండించిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతు పంటను వ్యాపార దళారులకు అమ్మకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చే ముందకు ప్రజలకు అనేక హామీలను ఇచ్చిందని, ఆ హామీల అమలుకు పూనుకోవాలని, ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు ఇంకా తమ తమ గ్రామాల తండాల్లో ఉన్న వివిధ సమస్యలను ముందు పెట్టి ప్రభుత్వం అమలు చేసే విధంగా పోరాడాలని పిలుపునిచ్చారు. గత పాలకుల్లాగే కాంగ్రెస్ పార్టీ కూడా అదే అక్రమాలకు అవినీతికి పాల్పడితే, ప్రజలపై అప్రజాస్వామికంగా వ్యవహరిస్తే ప్రజలు తగిన గుణపాఠాన్ని నేర్పిస్తారని హెచ్చరించారు.



## ఘనంగా రామయ్య నిత్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## హత్యాయత్నం కేసులో ముగ్గురికి జైలుశిక్ష

**కొత్తగూడెం లీగల్, జనవరి 2 - ప్రభాతవార్త:**

హత్యాయత్నం కేసులో ముగ్గురికి జైలుశిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి భానుమతి మంగళవారం తీర్పు చెప్పారు. 2018 అక్టోబర్ 17న మణుగూరు పైలెట్ కాలనీకి చెందిన రాధారపు వెంకటనారాయణ తన అల్లుడు నాగేశ్వరరావు, తన వియ్యపురాలు తులసమ్మలపై హత్యాయత్నం చేయడానికి ప్రయత్నించిన మణుగూరుకు చెందిన పెండ్యాల కోటేశ్వరరావు, ధనలక్ష్మి, పెండ్యాల రమేష్‌కుమార్, గాజులవరపు వెంకటేశ్వర్లు, శ్రీలతలు ప్రయత్నించారని, ఈ విషయంపైఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసుకోగా సీఐ అశోక్ విచారించారు. పెండ్యాల కోటేశ్వరరావు, ధనలక్ష్మి, రమేష్‌కుమార్‌లపై నేరం రుజువైందని కోర్టు భావించి ఒక్కొక్కరికి ఏడాదిపాటు జైలు శిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

## గ్రామసభలను పరిశీలించిన ఆర్డీవో మంగీలాల్



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలను మంగళవారం భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ దుమ్ముగూడెం మండలంలో పరిశీలించారు. మండల పరిధిలోని దుమ్ముగూడెం గ్రామపంచాయతీ వద్ద జరుగుతున్న గ్రామసభలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ .. ప్రజలు ధరఖాస్తులను అందించే క్రమంలో గ్రామసభలకు వచ్చిన అధికారులకు సహకరించాలని, ప్రతి ఒక్కరి ధరఖాస్తులను స్వీకరిస్తామని ఆయన తెలిపారు. ధరఖాస్తు ఫారాలను ప్రభుత్వమే అందిస్తుందని, బయటి దళారులను నమ్మవద్దని ఆయన తెలిపారు.

**-ఎమ్మెల్యే సందర్శన**

భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు దుమ్ముగూడెం, ప్రగళ్లపల్లి, గౌరారం, పెద్దనల్లబెల్లి, గ్రామపంచాయతీలో జరుగుతున్న గ్రామసభలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజల వద్ద నుండి ఆయన ధరఖాస్తులను స్వీకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజాపాలన గ్రామసభలో ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్‌రావు, ఎంపీడీవో జీ.ముత్యాలరావు, ఎంఈవో సున్నం సమ్మయ్య, ఆర్.ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్య, పలువురు అధికారులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి

**-అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలి**

**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

మంగళవారం ఉదయం స్థానిక 27,28 డివిజన్‌లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఖమ్మం ఎమ్మెల్యే, రాష్ట్ర, వ్యవసాయ, చేనేత, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల ప్రయోజనాలను ప్రజలకు అందించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని, పథకాల అమలులో ఏటువంటి అవకతవకలకు తావు లేకుండా చూడాలని, నిరుపేదలకు, అర్హులకు ప్రాధాన్యం ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభికి మంత్రి సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం వచ్చిన కొన్ని రోజుల్లోనే రెండు ప్రధానమైన స్కీంలను అమలు చచేశామని, మిగతా వాటిని కూడా అమలు చేయడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారన్నారని, ప్రజలు ఈనెల 6 వరకు ఆయా డివిజన్‌లలో, పంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించుకోవాలని, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవారికి అందుతాయని, ఇందులో ఎలాంటి అపోహలకు పెట్టుకోవద్దని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం చేసుకున్న దరఖాస్తుల్లో నిలువ నీడలేని పేదలను ఎంపిక చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, గజ్జెల లక్ష్మి వెంకన్న, కమర్తపు మురళి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, సాధు రమేష్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.